www.vishalabharati.com
epaper:vishalabharati.com

# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

సంపుటి:02 సంచిక:01, సోమవారం, 27.10.2023



## ప్రజల తెలంగాణ' చూపిస్తాం

- ఆరు గ్యారెంటీలు ఫస్ట్ కేబినెట్ లోనే అమలు
- కాళేశ్వర్యంలో లక్ష కొట్లు బొక్కారు
- 8 వేల మంది రైతుల ఆత్మహత్యలు జరిగాయి
- ఇటువంటి పాలన మనకు అవసరమా?
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

..మిగతా 2 లో





# ఈ పదవి నాకు లెక్కకాదు

## తెలంగాణ తెచ్చాననే కీర్తి నాకుంది

- దాని ముందు సీఎం పోస్టు ఓ లెక్కనా?
- పేదరికం పోవాలన్నదే నా కల
- కాంగ్రెస్ వస్తే దళారుల రాజ్యమైతది..
- ప్రజలు ఆగం కాకుండా ఆలోచించుకోండి
- కరెంటు బంద్ అయితే జీవన్‌రెడ్డి తెస్తడా..?
- రైతాంగానికి కాంగ్రెస్ దరిద్రం
- ప్రజా ఆశీర్వాదసభల్లో సీఎం కేసీఆర్

**విశాల భారతి,స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తీసుకువచ్చిన పేరే ఆకాశమంత పెద్దదని.. దాన్ని మించిన పదవి ఉన్నదా? నా అంత ఎక్కువ కాలం పని చేసిన తెలుగు ముఖ్యమంత్రి ఎవడూ లేడు. ఈ కీర్తి నాకు చాలు' అంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చాలా క్లియర్‌గా జగిత్యాలలో చెబుతున్నా. చాలా మందికి తెలుస్త లేదు. నాకేం కావాలి..? తెలంగాణ తెచ్చిన పేరే ఆకాశమంత పెద్దది. దాన్ని మించిన పదవి ఉన్నదా? అయినా మీరు మన్నించి ఇచ్చారు కాబట్టి రెండు సార్లు ముఖ్యమంత్రిగా చేసినా. నా అంత ఎక్కువ కాలం పని చేసిన తెలుగు ముఖ్యమంత్రి ఎవడూ లేడు. ఈ కీర్తి చాలు నాకు' అన్నారు.

**నా తండ్లాట దానికే..**

'నేను కొట్లాడేది నా పదవి కోసం కాదు. ఖచ్చితంగా తెలంగాణ వందకు వందశాతం పేదరికం లేని తెలంగాణ కావాలి.. అది నా పంథం. కేరళ రాష్ట్రం మాదిరిగా వందశాతం అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కావాలి. రైతాంగం గుండెమీద చేయి వేసుకొని ఆ హాయిగా నిద్రపోయి బ్రహ్మాండమైన పంటలు పండే తెలంగాణ కావాలి. తెలంగాణలో ప్రతి ఇంచుకు నీళ్లు రావాలి. దాని కోసం తండ్లాడున్నాం తప్పితే ఈ పదవి కోసం కాదు. నాకు 70 ఏళ్ల వయసు వచ్చింది. ఇంకా ఈ జీవితంలో. అందుకే దయచేసి మిమ్మల్ని కోరేది. పార్టీల వైఖరి, నాయకుల ఆలోచన సరళి ఆలోచించి ఓటేయాలి తప్ప ఆగమై ఓటు వేయొద్దని మనవి చేస్తున్నా. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో చర్చ పెట్టండి.. రాబోయే ప్రమాదాన్ని పసిగట్టండి..

..మిగతా 2 లో



## కేసీఆర్‌ను ఇంటికి పంపాలె

- పదేండ్ల పాలన పూర్తి అవినీతిమయం
- దందాలు చేయడమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పని
- బీజేపీ వస్తే.. అందరిని జైలుకు పంపిస్తాం..
- మక్తల్, నారాయణపేటలో టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు
- మక్తల్ సంకల్ప సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

..మిగతా 2 లో



## ఎన్నికలంటే ఐదొద్దుల

# పండుగ కాదు

- ఐదేళ్ల భవిష్యత్తు
- కాంగ్రెస్కు ఓటు వేసి రిస్క్‌లోపడొద్దు : మంత్రి హరీశ్ రావు

..మిగతా 2 లో

## తెలంగాణలో వచ్చేది

# కాంగ్రెస్ ప్రభుత్వమే

- మేం ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేస్తాం
- బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు
- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల క్రతువు ముగియటంతో.. కాంగ్రెస్ జాతీయ నాయకత్వాన్ని రాష్ట్రంలో మోహరించింది. ఆకట్టుకునే హామీలు, అధికార పార్టీని ఢీకొట్టే ఎత్తులతో దూకుడుగా వ్యవహరిస్తున్న ఆ పార్టీ .. మిగిలిన రెండు రోజులు పూర్తిగా ప్రచారం పైనే దృష్టి సారించింది. హస్తం అగ్రనేతలతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన నాయకులు, రాష్ట్ర నేతలు తీరిక లేకుండా నియోజకవర్గాల్లో పర్యటిస్తూ.. పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి తీరుతుందని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య ధీమా



..మిగతా 2 లో



## కాంగ్రెస్ ఓటమికి

# కారు పార్టీ కుట్రలు!

- 30కి పైగా నియోజకవర్గాల్లో టఫ్ ఫైట్
- గెలుపోటముల మధ్య 3, 5 శాతం ఓట్ల తేడా..
- బీజేపీ,జనసేన, బీఎస్పీ తరఫున పోటీలో బీఆర్ఎస్‌మద్దతు దారులు
- ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చేందుకు కుట్రలు
- మంద కృష్ణ, మోదీ ఆలింగనం డ్రామాలు అందులో భాగమేనా?

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

అసెంబ్లీ ఎన్నిక పోరు చివరి అంకానికి చేరింది. కాంగ్రెస్, బీఆరెస్, బీజేపీ పార్టీల అగ్ర నేతలు తెలంగాణలో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు, వరుస హామీలతో నేతల ఉపన్యాసాలు సాగుతున్నాయి. 95 నుంచి 100 స్థానాల్లో గెలుస్తామని బీఆరెస్ నేతలు చెబుతుంటే.. తమకు 70కి తగ్గకుండా వస్తాయని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆరెస్ మధ్యనే ఉంది. 30కి పైగా నియోజకవర్గాల్లో టఫ్ ఫైట్ కొనసాగుతున్నదని ఇప్పటికే వెల్లడైన సర్వేలు చెబుతున్నాయి. టఫ్ ఫైట్ నడిచే నియోజకవర్గాలలో ఏ పార్టీ గెలుస్తుందో ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ ముందు వరుసలో ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి.

**చీలిపోయే ఓట్లే కీలకం**

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీజనసేన కూటమి 118 సీట్లలో, బీఎస్పీ 111 నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నాయి. సీపీఎం 17 స్థానాల్లో పోటీకి నిలువగా, ఇండిపెండెంట్లు దాదాపు అన్ని నియోజకవర్గాలలో పోటీలు ఉన్నారు. బీజేపీ ఓ పది నియోజకవర్గాలలో గట్టి పోటీ ఇస్తుందని సర్వేలు చెబుతున్నాయి. ఇక బీఎస్పీ రెండు, మూడు నియోజకవర్గాలలో పోటీ ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. సీపీఎం పార్టీ ఎక్కడా గట్టి పోటీ ఇచ్చే అవకాశం లేకున్నా పోటీ చేసిన స్థానాల్లో 5నుంచి 10 వేల మధ్య ఓట్లు చీల్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతున్నది. ఇక ఇండిపెండెంట్లుగా పోటీ చేసిన వారిలో ఆయా పార్టీల నుంచి టికెట్లు లభించక స్వతంత్రులుగానో, లేక ఏదైనా పార్టీ నుంచో పోటీలో ఉన్నారు. ఇలా పోటీలో ఉన్నారు. కొన్ని స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు గట్టిపోటీ ఇచ్చే అవకాశం కనిపిస్తోంది. ఉదహరణకు హుజుర్ నగర్ లో పార్వార్డ్ బ్లాక్ తరపున పిల్లుట్ల రఘు ప్రధాన అభ్యర్థులకు దీటుగా పోటీ ఇస్తున్నారు. కొల్లాపూర్‌లో పోటీ చేసిన

..మిగతా 2 లో



# ఫామ్ హౌస్ సీఎం అవసరమా?

- పదేండ్లుగా తెలంగాణలో కుటుంబపాలనే
- బీజేపీ అంటేనే పేదలకు గ్యారెంటీ.. బీసీని సీఎం చేస్తాం
- మాకు ఓ చాన్స్ ఇవ్వండి ..ప్రధాని నరేంద్ర మోడీ



**విశాలభారతి,స్టేట్ బ్యూరో :**

ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని ప్రధాని మోదీ అన్నారు. తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఆదివారం తూఫ్రాన్ , నిర్మల్ లోని సకల జనుల సంకల్పం పేరుతో నిర్వహించిన బహిరంగ సభల్లో ప్రసంగించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని, అబద్ధపు హామీలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్లుగా రాష్ట్రంలో కుటుంబ పాలనే నడుస్తోందని, రాష్ట్రంలో రూ.కోట్లల్లో ఇరిగేషన్ స్కాం జరిగిందని ఆరోపించారు. కేసీఆర్ తన కుటుంబం గురించి మాత్రమే ఆలోచిస్తారని, ప్రజల భవిష్యత్ గురించి చింత లేదని ధ్వజమెత్తారు. నిర్మల్ లో బొమ్మల పరిశ్రమను బీఆర్ఎస్ పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ ప్రభుత్వం అంటే పేదలకు గ్యారెంటీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. సకల జనుల సౌభాగ్య తెలంగాణ బీజేపీతోనే సాధ్యమని, అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని పునరుద్ఘాటించారు.

**'ధరణి'తో భూ మాఫియా**

కేసీఆర్ ప్రభుత్వం 'ధరణి' ద్వారా భూ మాఫియాకు పాల్పడిందని ప్రధాని ఆరోపించారు. సర్కార్ స్టీరింగ్ ను కేసీఆర్ వేరే పార్టీ చేతుల్లో పెట్టారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కుటుంబ పాలన సాగుతోందన్న ఆయన, ప్రజలను కలవని, ఫామ్ హౌజ్ కు మాత్రమే పరిమితమయ్యే సీఎం మనకు అవసరమా.? అని ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్ పేదల వ్యతిరేక ప్రభుత్వమని, ఇక్కడి ప్రజలకు ఇళ్లు ఇవ్వకుండా

..మిగతా 2 లో

# కాంగ్రెస్ ఓటమికి కారు పార్టీ కుట్రలు!

**మొదటిపేజీ తరువాయి**

బర్రెలక్క అలియాస్ శిరీషకు సోషల్ మీడియాలో బాగా ప్రచారం వస్తుంది. ఇలా కొందరు ప్రధాన పార్టీల నేతలకు చెమటలు పట్టిస్తున్నారు. వీరిలో కొందరు గెలిచినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. ఈ నేపథ్యంలో అనేక నియోజకవర్గాలలో గెలిచే పార్టీకి వచ్చే మెజార్టీ కంటే చీలిపోయే ఓట్ల సంఖ్యే ఎక్కువగా ఉండొచ్చని పొలిటికల్ అనలిస్టులు అంటున్నారు.

**కారు పార్టీ కుట్రలు**

బీజేపీ, బీఎస్పీ ప్రధానంగా ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చే అవకాశం ఉందన్న చర్చ రాజకీయ వర్గాలలో జరుగుతోంది. ఇందు కోసం అధికార పార్టీనే ఆయా పార్టీల తరపున అభ్యర్థులను నిలిపినట్లు కాంగ్రెస్ ఆరోపిస్తుంది. ముఖ్యంగా కాంగ్రెస్‌కు 80 శాతం ప్రధాన ఓటు బ్యాంకుగా ఉన్న మాదిగల ఓట్లను తనవైపుకు తిప్పుకొనే యత్నాలు ఆయా పార్టీలు చేస్తున్నాయన్న వాదన వినిపిస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి మాదిగలను దూరం చేసే కుట్రలో భాగాంనే ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మోదీ సమక్షంలో తెరపైకి తెచ్చారని అంటున్నారు. మాదిగల సభ, మంద కృష్ణ ఆలింగనం డ్రామా అని అభిప్రాయపడుతున్నారు. దళితులు కాంగ్రెస్‌కు సంప్రదాయ ఓటు బ్యాంకుగా ఉన్నారు. వారిని దళితబంధు పేరుతో అమాంతం తనవైపు తిప్పుకొనేందుకు బీఆరెస్ ప్రయత్నించింది. అయితే.. ఈ పథకం అమలులో తీవ్ర జాప్యం, లబ్దిదారులందరికీ పథకం అమలు కాక పోవడం అనేక విమర్శలకు తావిచ్చింది. ఈ పథకాన్ని బీఆరెస్ కార్యకర్తల పథకంగా మార్చారన్న విమర్శలు కూడా వెలువడుతున్నాయి. ఇది నిజానికి మెజార్టీ దళితులను బీఆరెస్‌కు వ్యతిరేకంగా మార్చిందని అంటున్నారు. ఈ నేపథ్యంలో దళిత, బహుజనుల ఓటు బ్యాంకును తమ వైపుకు తిప్పుకోవడం ద్వారా రాష్ట్రంలో గణనీయమైన ఓటు బ్యాంకును చీల్చాలని పలువురిని బీఎస్పీ, ఇతర పార్టీల తరపున బరిలో నిలిపినట్లు పొలిటికల్ సర్కిల్లో చర్చ నడుస్తోంది. అంతిమంగా చీలే ఓట్లు ఏ పార్టీకి లాభం చేస్తుందన్న విషయం తెలియాలంటే.. డిసెంబర్ 3 వరకు వేచిచూడాల్సిందే.

# ఫామ్ హౌస్ సీఎం అవసరమా?

**మొదటిపేజీ తరువాయి**

అడ్డుకుంటోందని విమర్శించారు. ప్రపంచం మొత్తం మేక్ ఇన్ ఇండియా గురించి మాట్లాడుతోందని, బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ ఆ విషయమే ప్రస్తావించవని ధ్వజమెత్తారు. మతం పేరిట ఐటీ పార్కులు చేపడతామని కాంగ్రెస్ చెబుతోందని, ఓట్ల కోసమే ఈ పార్కులు ఏర్పాటు చేస్తోందని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఉగ్రవాదులు రెచ్చిపోయారని, బీజేపీ హయాంలో ఉగ్రవాదం తగ్గుముఖం పట్టిందని గుర్తు చేశారు.


**'బీజేపీతోనే సౌభాగ్య తెలంగాణ'**

బీజేపీతోనే సకల జనుల సౌభాగ్య తెలంగాణ సాధ్యమని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఈ శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 'పదేళ్లలో 4 కోట్ల పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు నిర్మించాం. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు ఏర్పాటు చేశాం. అధికారంలోకి వచ్చిన వెంటనే నిజామాబాద్ ను పసుపు నగరంగా ప్రకటిస్తాం. అలాగే ఆర్మూర్ పసుపు పంటకు జీఐ ట్యాగ్ వచ్చేలా కృషి చేస్తాం. పెట్రోల్, డీజిల్ పై వ్యాట్ తగ్గిస్తాం.' అని వివరించారు. సామాజిక న్యాయం బీజేపీతోనే సాధ్యమవుతుందని, బీసీలకు బీజేపీతోనే ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. ఈటలకు భయపడే సీఎం కేసీఆర్ రెండు చోట్ల పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దుబ్బాక, హుజూరాబాద్ లో ట్రైలర్ చూశారని, ఇకపై సినిమా చూస్తారని చెప్పారు.

# తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**మొదటిపేజీ తరువాయి**

వ్యక్తం చేశారు. కర్ణాటకలో సమస్య ఉంటే రైతులు హైదరబాద్లో ఆందోళన చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. కర్ణాటక రైతుల పేరుపై తెలంగాణలో నిరసన చేసేవాళ్లు కర్ణాటక రైతులు కాదని స్పష్టం చేశారు. కేసీఆర్కి కర్ణాటక రమ్మని ఓపెన్ ఛాలెంజ్ చేశానని.. కానీ ఆయన రాలేదని చెప్పారు. ఈరోజు కూడా కేసీఆర్ని కర్ణాటక రమ్మని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ కర్ణాటక వచ్చి అక్కడి ప్రభుత్వ పాలన చూడాలని సూచించారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు కర్ణాటక రావాల్సిందిగా కోరుతున్నామని సిద్ధరామయ్య తెలిపారు. తెలంగాణలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు అవుతాయని పేర్కొన్నారు. కర్ణాటకలో తాము ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం లేదని.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్, బీజేపీ నాయకులు చేస్తున్న ప్రచారం అబద్ధమని ప్రజలు మోసపోవద్దని సూచించారు. గ్యారెంటీ స్కీమ్ల అమలు కోసం వారు ప్రమాణస్వీకారం చేసిన రోజే కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. కర్ణాటకలో మహిళలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారని సిద్ధరామయ్య పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలు వచ్చేసరికి కేసీఆర్ అబద్ధాలు చెప్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికే నాలుగు గ్యారెంటీ పథకాలు అమలవుతున్నాయని వెల్లడించారు. ఇంకో గ్యారెంటీ పథకం జనవరిలో మొదలు పెడతామని చెప్పారు. గ్యారెంటీ పథకాలకు బడ్జెట్ కేటాయించేశామని.. నిధుల కొరత కూడా లేదని వివరించారు. మొత్తం రూ.38 వేల కోట్లు బడ్జెట్ కూడా కేటాయించామన్నారు. కర్ణాటకలో తమకంటే ముందున్న బీజేపీ 600 హామీలు ఇచ్చి, కనీసం 10 శాతం కూడా అమలు చేయలేకపోయిందని సిద్ధరామయ్య ఆరోపించారు. 'కర్ణాటకలో సమస్య ఉంటే రైతులు తెలంగాణలో ఆందోళన చేస్తారా?. తెలంగాణలో నిరసన చేసేవాళ్లు కర్ణాటక రైతులు కాదు. కర్ణాటక వచ్చి కేసీఆర్ కాంగ్రెస్ పాలన చూడాలి. తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు అమలు చేస్తాం. కర్ణాటకలో కాంగ్రెస్ హామీలు అమలవ్వలేదని అసత్యాలు చెబుతున్నారు. కేసీఆర్, కేటీఆర్, బీజేపీ చేస్తున్న ప్రచారం అబద్ధం.' సిద్ధరామయ్య, కర్ణాటక సీఎం. కర్ణాటకలో ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేయలేరని ప్రధాని మోదీ అన్నారని సిద్ధరామయ్య గుర్తుచేశారు. బిల్డర్ల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నామని కేటీఆర్ చేస్తున్న ప్రచారం అబద్ధమని.. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిప్పికొట్టాలనన్నారు. అలాగే యాద్యూరప్ప కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కర్ణాటకలో గత బీజేపీ ప్రభుత్వం 40 శాతం కమిషన్ తీసుకుందని కాంట్రాక్టర్ అసోసియేషన్ ఆరోపించిందని సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు.



# అవినీతితో ఉద్యోగాలకేనా తెలంగాణ

**జనసేన అధినేత పవన్ కల్యాణ్**

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** జనసేన పార్టీ ఆవిర్భావం.. తనకు పునర్జన్మ ఇచ్చిన తెలంగాణలో జరిగిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. తాను కోరుకున్న స్ఫూర్తినిచ్చిన తెలంగాణలో బీజేపీతో కలిసి పోటీ చేస్తున్నామని చెప్పారు. ఇక్కడి యువత కోరుకున్నది ఒక్కటే.. రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు వస్తాయని అనుకున్నారన్నారు. తాము సాధించుకున్న తెలంగాణలో అవినీతితో ఉద్యోగాలు సాధించుకునేందుకేనా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో నిర్వహించిన బీజేపీజనసేన విజయ సంకల్ప సభలో పాల్గొని ప్రసంగించారు. అందుకే నిరుద్యోగులు, యువత కష్టాల్లో తోడుగా ఉంటానని మాటిచ్చారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో జనసేనకు మద్దతు తెలిపిన తెలుగుదేశం కార్యకర్తలకు జనసేనాని పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో మొదటగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరవుతారనుకుంటే.. ఆఖరి క్షణంలో ఆయన రాకుండా బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేడీ నడ్డా వచ్చారు. ఈ సభకు భారీ స్థాయిలో పవన్ కల్యాణ్ అభిమానులు పోటెత్తారు. దీంతో సభ వద్ద అడ్డంగా ఉంచిన బారికేట్లను తోసుకుంటూ ముందుకు వచ్చారు.

# ఎల్బీనగర్‌లో.. బీఆర్ఎస్‌కు మూడోస్థానమేనా?



- సుధీర్‌రెడ్డి అక్రమాలపై ఎల్బీనగర్ ఓటర్లు ఫైర్
- అభివృద్ధి అంతా మేడిపండు చందమేనని విమర్శలు
- ఆత్మీయ సమ్మేళనాల్లో జై..జై.. పక్కకు వెళ్లెనంక నై..నై..!
- 'దేవిరెడ్డి' ఎన్నికల స్టంట్లకు పడిపోమంటున్న సెటిలర్లు
- కాంగ్రెస్‌కే తమ మద్దతు అని తేల్చేసిన కాలనీల నేతలు
- బీజేపీ రంగారెడ్డి క్లీన్ ఇమేజ్ తో కాంగ్రెస్‌కు టఫ్ ఫైట్
- 'చూసుకొని మురవ.. చెప్పుకొని ఏడవ' అనేలా సుధీర్‌రెడ్డి పరిస్థితి



**బీజేపీ ప్లాన్ సక్సెస్ అవుతుందా.?**

ఎల్బీనగర్‌లో సెటిలర్ల ఓట్లను పొందడానికి బీజేపీ ప్రయత్నాలు చేస్తుంది. వీరిలో ప్రధానంగా కమ్మ, కాపు, ఎస్సీ ఓట్లు ఉన్నాయి. వారిని తమవైపు తిప్పుకునేందుకు జనసేన పార్టీలో పొత్తు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అయితే, ఏపీలో టీడీపీ, జనసేన పొత్తులో ఉన్నాయి. ఇక్కడ ఉన్న కమ్మ ఓట్లకోసం జనసేన– టీడీపీ పొత్తు, కాపు ఓట్ల కోసం జనసేనతో పొత్తు పనికి వస్తుందని బీజేపీ భావిస్తున్నది. దీంతో బీజేపీ కాంగ్రెస్‌కు టగ్ఆఫ్‌వార్‌నడుస్తోంది.

**ఎల్బీనగర్, విశాల భారతి:**

'ఎల్బీనగర్‌లో దోపిడీలకు, కబ్జాలకు కేరాఫ్‌అడ్రస్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి' అంటూ ఆరోపణలెదుర్కొంటున్న దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి గ్రాఫ్‌రోజు రోజుకు పడిపోతోంది. గత రెండు రోజులుగా బీజేపీ నేతలు డబుల్ బెడ్‌రూమ్‌ఇండ్ల పంపిణీలో సుధీర్‌రెడ్డి అక్రమాలు, నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో భూముల కబ్జా లాంటి అవినీతి బాగోతాన్ని బయటపెడుతున్నారు. ఈ నేపథ్యంలో అలాంటి అవినీతి ఘనుడికి మళ్లోసారి అవకాశమిస్తే నియోజకవర్గం ఆగమే పలు కాలనీల్లో చర్చ సాగుతోంది. సుధీర్‌రెడ్డి మేక వన్నె పులిలా వ్యవహరిస్తాడని, ఆయన ఎల్బీనగర్‌లో చేసినఅభివృద్ధి అంతా 'మేడిపండు చందమే' అని వనస్థలి పురం డివిజన్‌లోని ఓ కాలనీ వాసులు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. బీఆర్ఎస్ఎన్నికల ప్రచారంలో జనం భారీ సంఖ్యలో కనిపిస్తున్నా.. అది పెయిడ్‌బ్యాచేనని .. పైసలిస్తే.. జై..జై .. లేకపోతే నై..నై అంటున్నారని పలువురు చర్చించుకుంటున్నారు. సెటిలర్ల సంఘం నాయకులు ఇప్పటికే అవకాశవాద బీఆర్ఎస్‌పార్టీకి, అందులోనూ అక్రమాల సుధీర్‌రెడ్డికి అసలే ఓటువేయమని చెప్పడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ టీడీపీ, కమ్యూనిస్టుల పొత్తుతో ప్రచారంలో దూసుకెళ్తున్నారు. బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి క్లీన్‌ఇమేజ్ ఉన్న వ్యక్తి కావడం, బీసీ సీఎం నినాదం, ఎమ్మార్పీఎస్, జనసేన తోడు కావడంతో కాంగ్రెస్‌తో హోరా హోరీగా తలపడుతున్నారు. దీంతో ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ వర్సెస్‌బీజేపీ అన్నట్లు సాగుతోంది. బీఆర్ఎస్‌కు మూడో స్థానమే ఖాయమయ్యేలా కనిపిస్తోంది.

**అక్రమాలపై నియోజకవర్గ ప్రజల ఫైర్..**

సుధీర్‌రెడ్డి కాంగ్రెస్‌లో గెలిచి బీఆర్ఎస్‌లోకి వెళ్లినప్పటి నుంచే ఆయనపై తీవ్ర వ్యతిరేకత మొదలైంది. దాని ఫలితంగానే బల్దియా ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు అన్ని డివిజన్లను బీజేపీకి కట్టబెట్టారు. ఈ ఫలితాలు సుధీర్‌రెడ్డిపై వచ్చిన అక్రమాల ఆరోపణలకు బలం చేకూర్చాయి. సుధీర్‌రెడ్డి రాజకీయంగా ఎంతో అనుభవం ఉన్న నాయకుడైనా.. ఆయనపై అవినీతి, కబ్జాల ఆరోపణలు ఈ సారి గెలుపునకు చేటు తెచ్చాయి. 11 డివిజన్లలో కనీసం ఒక్క కార్పొరేటర్‌ను కూడా గెలిపించలేని అసమర్థ ఎమ్మెల్యే అన్న విషయం నిరూపితమైంది. అయితే ఆ ఎన్నికల్లో డిసైడింగ్ ఫ్యాక్టర్ గా ఉన్న సెటిలర్లతో పాటు గంపగుత్తగా బీజేపీకి వేయడం గమనార్హం.

**మొదటి నుంచి క్లీన్‌ఇమేజ్‌కే పట్టం..**

మొదటి నుంచి ఎల్బీనగర్‌ఓటర్లు విలక్షణమైన తీర్పు ఇచ్చారు. క్లీన్‌ఇమేజ్ ఉన్న నేతలకే పట్టం కట్టారు. సుధీర్‌రెడ్డి ఫస్ట్‌టైమ్‌గెలిచినప్పుడు ఆయనపై అక్రమాల ఆరోపణలు లేవు. కానీ నేడు దాదాపు 20 వేల కోట్లకు పైగా అక్రమాస్తులు కూడబెట్టారని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆయన పేరు చెప్తే ఓటర్లు 'నోటితో మద్దతు ఇచ్చి నొసటితో' వెక్కిరిస్తున్నారు. దీంతో గెలుపు దాదాపు అసాధ్యమే అని తెలుస్తోంది. 2014 ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎల్బీనగర్ నుంచి టీడీపీ తరఫున బీసీ నేత ఆర్.కృష్ణయ్య సీఎం అభ్యర్థిగా బరిలో దిగారు. టీడీపీ, సెటిలర్ ఓట్లు, బీసీల అండ కలిసివచ్చి ఆయన సులువుగా విజయం సాధించారు. ఆయనపై ఎలాంటి ఆరోపణలు కూడా లేవు. బీఆర్ఎస్ తరఫున పోటీ చేసిన ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ రెండోస్థానంలో నిలిచారు. ఆయనకు నియోజకవర్గంలో వ్యక్తిగత ఇమేజ్ ఉన్నా, పలు ఆరోపణలు కూడా ఉన్నాయి. అందుకే ఆయన ఇప్పటి వరకు ఒక్కసారి కూడా గెలవలేకపోయాడు. కాకపోతే నాటి టీఆర్ఎస్‌వేవ్‌కలిసి వచ్చి సెకండ్‌ప్లేస్‌లో నిలిచారు. ఇలా సెటిలర్ ఓటర్లు ప్రతి ఎన్నికల్లో చాలా తెలివిగా వ్యవహరిస్తూ.. క్లీన్‌ఇమేజ్ ఉన్నవారికే పట్టం కడుతూ వస్తున్నారు.

**కాంగ్రెస్‌కు కలిసొచ్చేనా..**

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌అంటూ ఎల్బీనగర్‌లోని సెటిలర్లు ఆందోళనలు చేశారు. ఆ సమయంలో కాంగ్రెస్‌పార్టీతో పాటు సుధీర్‌రెడ్డి కూడా ఆందోళనలో పాల్గొన్నారు. సీబీఎన్‌అరెస్ట్‌ను ఖండించారు. అయినా.. సెటిలర్లు కాంగ్రెస్‌కే తమ మద్దతు ఉంటుందని ప్రకటించారు. దీంతో సెటిలర్ల ఓటు బ్యాంక్ తమకే పడుతుందనే నమ్మకంతో కాంగ్రెస్ ఉంది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పూర్వపు టీడీపీ నేత కావడం, నేటికీ చంద్రబాబు తన రాజకీయ గురువు అని చెబుతుండటం సెటిలర్ల ఓట్లను ఆకర్షించడంలో భాగమే అని తెలుస్తోంది. గతంలో మల్కాజిగిరి నుంచి ఎంపీగా పోటీ చేసిన రేవంత్ కు అక్కడి టీడీపీ కార్యకర్తలు, సెటిలర్లు సహకరించారనే టాక్ ఉంది. ప్రస్తుతం మధుయాష్కీ కూడా జాతీయ స్థాయి బీసీ నేత కావడం , ఛరిష్మా ఉన్న లీడర్‌కావడంతో ఆయనకే గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

**సుధీర్‌రెడ్డి ఎన్ని ఎత్తులు వేసినా ..**

2018 ఎన్నికల్లో సెటిలర్లు ఎక్కువగా ఉండే స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించారు. ఈ సారి బీఆర్ఎస్ ప్రభుత్వంపై పెరిగిన వ్యతిరేకత, చంద్రబాబు అరెస్ట్, ఆందోళనలు, నిరసనలపై కేటీఆర్ కామెంట్లు సెటిలర్ల ఓట్లను దూరం చేస్తాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్‌అధినేత కేసీఆర్‌కనీసం స్పందించకపోవడం, కేటీఆర్‌చేసిన ఆ కామెంట్లను టీడీపీ, కమ్మ సంఘాలు తీవ్రంగా పరిగణించాయి. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పనామా చౌరాస్తా వద్ద చంద్రబాబు అరెస్టును ఖండించినా, ఎన్టీఆర్‌విగ్రహానికి నివాళి అర్పించినా.. ఆయన ఎన్నికల స్టంటేనని సెటిలర్లు చెప్తుండడం గమనార్హం. దీంతో ఎల్బీనగర్‌బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌రెడ్డి 'ఎవరినీ సెటిలర్లుగా చూడం.. అందరినీ కుటుంబ సభ్యులుగా చూస్తాం' అంటూ సర్దిచెప్పే కామెంట్లు చేసినా.. మార్పు కనిపించడం లేదు. ఏది ఏమైనా సుధీర్‌రెడ్డి ఓటమి ఖాయమని తెలుస్తోంది.

# ఈ పదవి నాకు లెక్కకాదు



**మొదటిపేజీ తరువాయి**

తప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి ఘనవిజయాన్ని చేకూర్చండి. సంజయ్ అడిగిన కోరికలన్నీ నెరవేరుస్తాం. వందశాతం చేయించే బాధ్యత నాది అని హామీ ఇస్తున్నా. సంజయ్‌ని పెద్ద ఎత్తున ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నా' అన్నారు.

**కరెంట్‌బంద్‌అయితే జీవన్‌రెడ్డి తెస్తడా?**

జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై సీఎం కేసీఆర్ సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. జీవన్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'జీవన్‌రెడ్డి ఇక్కడ నిలబడ్డడు. ఆయనతోని ఏం అవుతుంది? ఆయన చేస్తడు? స్టేట్ పాలసీ అంటడు.. ఇంట్ల పంటడు. ఏమన్న చేస్తడా? రేపు కరెంటు బంద్ అయితే తెస్తడా? వీఆర్వోలు వచ్చి భూములు ఆగమైతే ఏమన్నా చేస్తడా? రేపు ఎవడో ముఖ్యమంత్రి అయితే వాడు చేస్తడు.. ఈయన ఏం చేయాలే.. భజన చేయాలి. అంతకుమించి ఏమన్న ఉంటదా? అందుకే నేను చెప్పేది. గడబిడ అయిపోయి ఆగమై ఓట్లు వేయొద్దు. ఓటు వేస్తే మన తలరాతను కూడా మారుస్తుంది. చాలా జాగ్రత్తగా ఉండాలి' అంటూ హెచ్చరించారు.

**తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ శని..**

'రైతులకు కాంగ్రెస్ ఒక అశనీపాతం. తెలంగాణ ప్రజలకు శని. రైతాంగానికైతే మరీ దరిద్రం. ధరణి, కరెంటుపై దుర్మార్గం ఆలోచనలన్నీ. ఇవన్నీ మేం భరిస్తామంటే మీ ఖర్మ నేనేం చేయలేను. దయచేసి ఆలోచించకుండా ఓటు వేస్తే లేని ప్రమాదం కొని తెచ్చుకున్నట్లు అవుతుంది అనవసరంగా. పదేళ్ల నుంచి నేను చేసిన కష్టం బూడిదలో పోసి పన్నీరు అవుతుంది. ఆగమాగం అవుతది. ఎల్లమ్మ గూడపెట్టుకొస్తే మల్లమ్మ మాయం చేసినట్లు అవుతుంది. ఇబ్బందులపాలవుతాం. జాగ్రత్తగా ఆలోచించాలని కోరుతున్నా. ఇవన్నీ కూడా ఆషామాషీ వ్యవహారాలు కాదు. ఎలక్షన్లు ఎప్పుడూ వచ్చినా.. సందర్భం ఏదైనా.. క్యాండిడేట్లనే కాదు.. పార్టీలను కూడా చూడాలి. ఆ పార్టీల పాలసీలను కూడా తప్పకుండా చూడాలి, విచారించాలి. ఆ పార్టీల వైఖరి, పాలసీలపై ఓట్లు పడాలి. అది మంచి ప్రజాస్వామ్యం. మన ఇబ్బందులు మనమే కొని తెచ్చుకోవద్దు కదా? మన వేలుతో మన కన్నునే పొడుచుకోవద్దు కదా? బంగారు కత్తి అని మెడకోసుకుంటమా? అట్ల ఉండద్దు కదా? అందుకోసమే జాగ్రత్తగా ఉండాలని మనవి చేస్తున్నా'నన్నారు.

**గాలి లేదు గత్తర లేదు..**

'అందులో ఇప్పుడు 12 మంది ముఖ్యమంత్రులు ఉన్నరు. ఎవడు ముఖ్యమంత్రి అయితడో వాని అయ్యకు తెల్వది. వాడు గెలిచేది నా సచ్చేది లేదు. మనమే బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుస్తున్నాం. అందులో అనుమానం లేదు. వీళ్లు ఎవరూ ఏం చేయలేరు. వీళ్లది వట్టి ముచ్చటే. గాలి లేదు గత్తర లేదు. ఉన్నకాడికి బీఆర్ఎస్‌దే గాలి ఉన్నది. ఇవాళ నేను మాట్లాడేది 86వ సభ. రేపు, ఎల్లుడి నా ప్రచారం కంప్లీట్ అవుతుంది. ఏనుగెల్లింది.. తోచ చిక్కింది. ఇవాళ జగిత్యాలలో చెబుతున్నా. మళ్లీ వచ్చిననాడు యాది చేస్తా. వందశాతం భయంకరమైన మెజారిటీతో బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలిచి చేసేది ఏం లేదు. ఏమున్నా కేసీఆర్ నాలుగు తిట్లు తిట్టడానికి పనికి వస్తరు తప్పా.. ఇక్కడ ప్రజలకు పని చేసేందుకు పనికిరారు. ఇవాళ పల్లెల్లో పల్లె దవాఖానాలు.. పట్టణాల్లో బస్తీ దవాఖానాలు.. హైదరాబాద్‌లో బ్రహ్మాండమైన కార్పొరేట్ దవాఖానలు ఇవన్నీ మీ కండ్ల ముందటే ఉన్నయ్' అన్నారు.

# ప్రజల తెలంగాణ' చూపిస్తాం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏం అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సంగారెడ్డి, అంథోల్ లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ధరణి పోర్టల్ పేరుతో పేదల భూములు ఆక్రమించుకున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలనలో 8 వేల మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని అన్నారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు క్యూలో ఎదురు చూస్తున్నారని, పేపర్ల లీక్ తో వారు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రధాని మోదీ, కేసీఆర్ కలిసి ప్రజల డబ్బులు దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, ప్రజా పాలన అంటే ఏంటో చూపిస్తామని స్పష్టం చేశారు.

**'దొరల, ప్రజల తెలంగాణ మధ్య ఎన్నికలు'**

ఈ ఎన్నికలు దొరల తెలంగాణ, ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అసలైన అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. తొలి కేబినెట్



సమావేశంలోనే 6 గ్యారెంటీలపై సంతకం పెట్టి అమలు చేస్తామని స్పష్టం చేశారు. 'మహిళలకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇస్తాం. అలాగే వారి ఖాతాలో ప్రతి నెలా రూ.2,500 వేస్తాం. ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తాం. 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్, రైతులకు ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా, కౌలు రైతులకు కూడా ఎకరానికి రూ.15 వేల చొప్పున సాయం అందిస్తాం. భూమి లేని వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తాం.' అని రాహుల్ వివరించారు.

**'నిరుద్యోగుల బాధలు విన్నా'**

శనివారం రాత్రి హైదరాబాద్ అశోక్ నగర్ లోని నిరుద్యోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నానని, రాష్ట్రంలో పేపర్ లీకేజీ వల్ల వారు ఎంతో నష్టపోయారని రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో ఖర్చు చేసి పరీక్షలకు సిద్ధమైతే, అవి రద్దవడంతో వారి బాధలు వర్ణనాతీతమని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు, నిరుద్యోగులకు రూ.5 లక్షలతో యువ వికాసం అమలు చేస్తామని చెప్పారు. ప్రతి మండలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూళ్లు నిర్మిస్తామని అన్నారు. కాంగ్రెస్ ఏం చేసిందని బీఆర్ఎస్ అంటోందని, 'కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చింది. మీరు ఏ స్కూల్ చదివారో ఆ స్కూల్ కట్టించింది కాంగ్రెస్ పార్టీ.' అని పేర్కొన్నారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును రికవరీ చేసి కాంగ్రెస్ ముఖ్యమంత్రితో ఆ నగదును పేదల అకౌంట్ లో వేస్తామని అన్నారు.

**'ఆ మూడు పార్టీలు ఒక్కటే'**

రాష్ట్రంలో బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ ఒక్కటయ్యాయని రాహుల్ గాంధీ మండిపడ్డారు. 'ల్యాండ్స్, మైన్స్, వైన్స్ అంతా కేసీఆర్ కుటుంబం చేతిలోనే ఉంది. బీఆర్ఎస్, బీజేపీ మధ్య మంచి స్నేహం కుదిరింది. ప్రధాని మోదీ నాపై 24 కేసులు పెట్టారు. నా ఎంపీ సభ్యత్వం రద్దు చేసి ఎంపీల క్వార్టర్స్ నుంచి నన్ను పంపించేశారు. అవినీతిపరుడైన కేసీఆర్ పై మాత్రం ఒక్క కేసు కూడా లేదు.' అని ధ్వజమెత్తారు. ప్రజలు ఆలోచించి హస్తం పార్టీకి ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# బీఆర్ఎస్ లో ప్రతి ఎమ్మెల్యే అవినీతిపరుడే

- రాష్ట్రంలోని ప్రతి స్కీమ్ లో అవినీతి
- కాంగ్రెస్ పార్టీది కూడా అదే పరిస్థితి
- రాఫెల్, కామన్ వెల్త్, 2జీ, 3జీ అన్నీ స్కామ్‌లే..
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
బీఆర్ఎస్ ప్రతి ఎమ్మెల్యే అవినీతిపరుడేనని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. ఆదివారం ఎర్రగడ్డలో ప్రధాని మోడీ మన్‌కీ బాత్ 107 వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ. నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్థానిక ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ.. తెలంగాణ సర్కారు ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అవినీతిమైందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ రాఫెల్, కామన్వెల్త్, 2జీ, 3జీ పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కు ఏటీఎంలా మారిందని విమర్శించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇళ్లు నిర్మించామని, ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకాన్ని కేసీఆర్ ఇక్కడ అమలు చేయడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని మోసం చేశారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలు అని ఆరోపించారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక ఉజ్వల యోజన పథకం కింద ప్రతి ఏడాది ఉచితంగా 4 సిలిండర్లు, ఎరువులు సబ్సిడీకి అందిస్తామని హామీ ఇచ్చారు.

# కామారెడ్డిలో కేసీఆర్, రేవంత్ ఓడిపోతున్రు..

- గజ్వేల్ లోనూ కేసీఆర్ ఓటమి ఖాయం
- కేసీఆర్ ను భూబకాసురుడు అంటున్నరు
- తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నరు
- బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్ చార్జి ప్రకాశ్ జవదేకర్



**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**
కామారెడ్డిలో సీఎం కేసీఆర్ తో పాటు టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఇద్దరూ ఓడిపోతున్నారని, అలాగే సీఎం కేసీఆర్ గజ్వేల్ లోనూ ఓటమి చవిచూస్తారని బీజేపీ రాష్ట్ర ఎన్నికల ఇన్ చార్జ్ ప్రకాశ్ జవదేకర్ వ్యాఖ్యానించారు. సోమాజిగూడ బీజేపీ మీడియా సెంటర్ లో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయని ఆయన ధీమా వ్యక్తంచేశారు. కామారెడ్డి, గజ్వేల్ లో బీజేపీ గెలుపు తథ్యమని జోస్యం చెప్పారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు రెండు శాతం మందికి కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని జవదేకర్ పేర్కొన్నారు. ధరణి పోర్టల్ లో ఎన్నో తప్పిదాలు జరిగాయని, దీనికి ముఖ్యమంత్రే కారణమని ఆయన విమర్శలు చేశారు. కేసీఆర్ ను భూ దొంగ అని ప్రజలు తిడుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటేనని 2004లో కలిసి పోటీచేశాయని ఆయన గుర్తుచేశారు. 50 ఏండ్లు ప్రత్యేక రాష్ట్రం రాకుండా కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. 1965లో 350 మంది మరణానికి కారణం కాంగ్రెస్ పార్టీయేనని విమర్శలు చేశారు. కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని తెలంగాణ ప్రజలు మర్చిపోలేదని జవదేకర్ ఫైరయ్యారు.



# కేసీఆర్‌ను ఇంటికి పంపాలె

- పదేండ్ల పాలన పూర్తి అవినీతిమయం
- దందాలు చేయడమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పని
- బీజేపీ వస్తే.. అందరిని జైలుకు పంపిస్తాం..
- మక్తల్, నారాయణపేటలో టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు
- మక్తల్ సంకల్ప సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:** సీఎం కేసీఆర్‌ను ఇంటికి పంపే సమయం వచ్చిందని బీజేపీ అగ్రనేత, కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ఈ ఎన్నికలు తెలంగాణ భవిష్యత్ ను నిర్ణయించేదని ప్రజలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మక్తల్‌లో బీజేపీ నిర్వహించిన సంకల్ప సభలో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌లో గెలిచిన వాళ్లు మళ్లీ బీఆర్ఎస్‌కు అమ్ముడుపోతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఎప్పుడూ వారసుల గురించే ఆలోచిస్తాయని ధ్వజమెత్తారు. కేసీఆర్ ఇచ్చిన ఏ హామీ నేరవేర్చలేదని, దళిత సీఎం, మూడెకరాల భూమి ఇస్తామని మాట తప్పారని మండిపడ్డారు. ప్రజల పనులు వదిలేసి దందాలు చేయడమే బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పని అని ఆరోపించారు. మంత్రులు, ఎమ్మెల్యేల భూకబ్జాలకు అడ్డు లేకుండా పోయిందని, బీజేపీ అధికారంలోకి రాగానే అందరిని జైలుకు పంపిస్తామన్నారు. తెలంగాణలో బీసీ అభ్యర్థిని సీఎంగా ప్రకటించిన ఏకైక పార్టీ బీజేపీ అని అన్నారు. బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. బీజేపీ గెలిస్తే మక్తల్, నారాయణపేటలో టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజా సమస్యలను అసెంబ్లీలో వినిపించాలి

- అందుకే బర్రెలక్కకు నేను సపోర్ట్ చేస్తాను
- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ



విశాలభారతి,స్టేట్ బ్యూరో:
ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే యువత ఎన్నికలలో పాల్గొనాలని సీబీఐ మాజీ సంయుక్త సంచాలకులు లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో నిర్వహించిన రాజ్యాంగ దినోత్సవంలో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని దానిని వృధా చేయొద్దని విద్యార్థులకు సూచించారు. యువత రాజకీయాల్లోకి వస్తే .. దేశం రూపురేఖలు మారిపోతాయని ధీమా వ్యక్తం చేశారు. వారి ఆలోచన విధానాలు దేశాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తాయని పేర్కొన్నారు. ప్రస్తుత రాజకీయాల్లోకి యువత పాత్ర ఎంతో అవసరం ఉందన్నారు. రాజకీయాల్లోకి వచ్చ యువతకు తాను ఎప్పుడు సపోర్ట్గా ఉంటానని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థినిగా బరిలో ఉన్న శిరీష అలియాస్ బర్రెలక్కకు తాను మద్దతు ప్రకటిస్తున్నానని చెప్పారు. ఎన్నికల గురించి కొన్ని సూచనలు ఇచ్చామని తెలిపారు. ఆమెను గెలిపించాలని ప్రజలకు సూచించారు. ఓటింగ్ శాతం పెరిగితే.. ఎన్నికల్లో.. రాజకీయాల్లో ధన ప్రభావం తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.



# హుజూర్‌నగర్‌లో సింహం జోరు

- పిల్లుట్లకు రోజు రోజుకు పెరుగుతున్న ప్రజాభిమానం
- కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు దీటుగా ప్రచారం
- బలమైన బీసీ నేతగా ప్రజల్లో ఆదరణ
- ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా గట్టిపోటీ
- బీసీలు, దళితులు, గిరిజన, బహుజనుల మద్దతు
- ఓజో ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**
తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక భూమిక పోషించిన ప్రాంతం. దేశంలోనే ప్రసిద్ధిగాంచిన సిమెంట్ పరిశ్రమలకు నిలయం. గ్రానైట్ రాళ్లు, కృష్ణమ్మ పరవళ్లు, పచ్చని పొలాలతో కళకళలాడే హుజూర్‌నగర్ నియోజకవర్గం.. ఇప్పుడు రాజకీయ మంటలతో హీటెక్కింది. ఓవైపు రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మరోవైపు అధికార పార్టీ సిటింగ్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి. వీరిద్దరికి పోటీగా.. ప్రజల మద్దతుతో ఈ ప్రతిష్ఠాత్మక ఎన్నికల్లో తానేంటో నిరూపించుకునేందుకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పిల్లుట్ల రఘు సిద్ధమవుతున్నారు. ఇద్దరు రెడ్ల ప్రాభల్యంలో ఏకైక బీసీ నాయకుడిగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులకు దీటుగా గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గంలో పిల్లుట్ల రఘుకు రోజు రోజుకు ప్రజాదరణ పెరుగుతుంది. ముఖ్యంగా బీసీలు, దళితులు, గిరిజన, బహుజనులలో ఆయనకు తిరుగులేదని మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది.

**విస్తృత పర్యటనలు**
ఓజో ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అందరి మన్ననలు పొందడం, హుజుర్నగర్ మండలం పలు వార్డుల్లో విస్తృత పర్యటనలు చేయడం, సింహం గుర్తు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు గడపగడప తిరుగుతూ భరోసానిస్తూ, ప్రజల సమస్యలు వింటూ సింహం గుర్తు ఎమ్మెల్యేగా గెలిచి అధికారంలోకి రాగానే అన్ని సమస్యలు తీరుస్తానన్నారు. ఈ సందర్భంగా పిల్లుట్ల రఘు మాట్లాడుతూ.. నియోజవర్గంలో కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలకు ఓడిపోతామని భయం పట్టుకుందని, తనపై అమ్ముడుపోయాడని దుష్ప్రచారలు,అసత్య ప్రచారాలు చేస్తున్నారని కుమ్మక్కయి అమ్ముడుపోయే బ్యాచులు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలు అని ఎవరేన్ని అసత్య ప్రచారాలు చేసిన సింగల్ గా సింహం గుర్తుతో ఎమ్మెల్యేగా గెలుస్తానన్నారు. తాను స్వచ్ఛమైన ప్రజా సేవలు చేస్తుంటే, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ, అవినీతి పాలనలు,స్వార్ధ పాలనలు చేస్తూ అల్ప సంతోషం పడుతున్నారన్నారు .

**కంచుకోటకు బీటలు**
నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్నది. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, తెలంగాణ ఏర్పాటయ్యాక టీపీసీసీ అధ్యక్షుడిగా పనిచేసిన ఉత్తమ్.. నియోజకవర్గాన్ని పట్టించుకోలేదు. మూడు సార్లు గెలిచినా.. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉత్తమ్ ముఖ్యమంత్రి అవుతారని ఆయన అభిమానులు అబద్ధాలు చెబుతూ ప్రచారం చేస్తూ ప్రజలు మభ్య పెడుతున్నారు.



**సింహం గుర్తు.. బలంగా ప్రజల్లోకి**

**హుజూర్ నగర్ నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ పీసీసీ చీఫ్ ఉత్తంకుమార్ రెడ్డి కి సైతం సింహం భయం వెంటాడుతున్నట్లు సమాచారం. ఓజో ఫౌండేషన్ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టి, గ్రామీణ ప్రజల్లోకి వెళ్లిన యువ నాయకుడు పిల్లుట్ల రఘు ఆల్ ఇండియా ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుతో నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆయన నియోజకవర్గంలోని దళిత, గిరిజన, బహుజన వర్గాలను ఆకర్షిస్తూ ఇప్పటికే తన ఫౌండేషన్ పేరుతో చేపట్టిన అనేక కార్యక్రమాలు ఈ ఎన్నికల్లో ప్రయోజనం చేకూరుస్తాయని ఆశిస్తున్నారు. తాజాగా ప్రారంభించిన ఎన్నికల ప్రచారంలో దళిత, గిరిజనులు, బహుజనులు పెద్ద ఎత్తున పాల్గొని విస్తృత ప్రచారం చేస్తున్నారు. ఇప్పటికే ఓజో ఫౌండేషన్ పేరుతో రఘు చేపట్టిన నిరుద్యోగులకు ఉచిత శిక్షణలు, ఆర్థిక సహకారం, సేవా కార్యక్రమాలు బలంగా ప్రజల్లోకి వెళ్లాయి. ఇవి స్థానిక ఎమ్మెల్యే సైదిరెడ్డి తో పాటు కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తంకుమార్ రెడ్డికి మింగుడు పడడం లేదు. ఎలాగైనా ఆయనను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారు. బీసీ సామాజిక వర్గానికి పిల్లుట్ల రఘుకు బలమైన మద్దుతు నేపథ్యంలో ఈ సారి ఎన్నికల్లో ఆయన గెలిచిన ఆశ్చర్యం పోవాల్సిన అవసరం లేదు.**

అయినా ఉత్తమ్ గెలవడం కష్టమే. ఇక అధికార పార్టీ అంగబలం, అర్థబలంతో రంగంలోకి దిగింది. ఇన్నాళ్లు ప్రజలను పట్టించుకోని ఎమ్మెల్యే సైదిరెడ్డి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాడు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు డబ్బులు పంచి ప్రజలను ఓట్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు. కానీ ఇక్కడి ప్రజలు అమ్ముడుపోయేందుకు సిద్ధంగా లేమని, డబ్బులు తీసుకొని మరీ తమకు అందుబాటులో ఉండే పిల్లుట్ల రఘు సింహం గుర్తుకు ఓటు వేస్తామని బహిరంగంగానే చెబుతున్నారు.

**ఆ పార్టీలపై వ్యతిరేకత**
నియోజకవర్గంలో తను ప్రజా సేవలు చేస్తుంటే వారు భూకబ్జాలు, రౌడీయిజం, గుండాయిజం, పేకాట రాయలను పోషిస్తున్నారని, ప్రజల ఓట్లతో గెలిచి వారిని పట్టించుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని ఇటువంటి నాయకులకు ప్రజలు అవకాశం ఇవ్వవద్దని ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పి నియోజవర్గం నుంచి తరిమివేయాలని అన్నారు. పనికి మంది ప్రజలు ఇళ్లను కూల్చి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు అని, ప్రజలు కిరాయి ఇళ్లలో బిక్కు బిక్కు మంటూ బతకవలసి వస్తుందని ఇన్ని రోజులు ప్రజల్ని పట్టించుకోకుండా అధికారం అనుభవించి ఎలక్షన్ల దగ్గరకు వచ్చేసరికి మన ఇంటికి వచ్చి ఓట్లు అడిగే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

**భయపడేది లేదు**
పార్టీలు మనలో మనకు గొడవలు పెడతాయని, కేసులు పెడతాయని, పార్టీలను, పార్టీనాయకులను నమ్మవద్దని అన్నారు. పార్టీలకు కొమ్ములు కాసేవారికి ప్రభుత్వ పథకాలు దళిత బంధు,రైతుబంధు అన్ని వారికి అందుతున్నాయని.. సామాన్యుల పరిస్థితి దుర్భరంగా తయారైందని అన్నారు. తనని సింహం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పార్టీలతో సంబంధం లేకుండా స్వచ్ఛమైన ప్రజాపాలనను చేసి చూపెడతానన్నారు. అధికారంలోకి అర్హులైన పేదవారందరికీ కొత్త ఇల్లు నిర్మిస్తానన్నారు. ఒకరు నియోజకవర్గాన్ని నేనే అభివృద్ధి చేశానని, మరొకరు 3500 కోట్లతో అభివృద్ధి చేశానని గొప్పలు చెప్పుకుంటున్నారని అంత గొప్పగా అభివృద్ధి చేస్తే నియోజవర్గం దుమ్ముధులితో, రోడ్లన్నీ గుంతలతో నిండి ఉన్నాయన్నారు. నీటి వసతిని రోడ్డులు పట్టించుకోని ఈ నాయకులు ప్రజలను ఎలా పాలిస్తారని పిల్లుట్ల రఘు ప్రశ్నిస్తున్నారు.

**గత నేతలపై వ్యతిరేకత**
హుజూర్ నగర్ గత ఎమ్మెల్యే ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిపై స్థానికంగా ప్రజల్లో వ్యతిరేకత నెలకొందనే ఆరోపణలు ఉన్నాయి. నియోజకవర్గ అభివృద్ధిని ఆయన పక్కన పెట్టారన్న విమర్శలు ఎదుర్కొంటున్నారు. భూకబ్జాలు, దందాలు, ఎమ్మెల్యే పేరుతో కిందిస్థాయి లీడర్లు చేసిన అరాచకాలు అన్నీఇన్నీ కావనే చర్చ సాగుతోంది. సంక్షేమ పథకాలు కూడా కేవలం తమ కార్యకర్తలకే ఇచ్చారన్న అపవాదు ఉంది. ఇది ఆయనకు పెద్ద మైనస్ అయింది. పంచాయితీలు, సెటిల్మెంట్లతో ఎమ్మెల్యే బిజీగా ఉంటూ, సామాన్య ప్రజలను పట్టించుకోలేదనే ఆరోపణ సైతం ఉన్నాయి. దీంతో సామాన్యులు, కిందిస్థాయి లీడర్లు, గిరిజనులు, యువతలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. వీరంతా పిల్లుట్ల రఘుకు మద్దతు ఇస్తున్నారు. కలిసివచ్చే వారితో రఘు ప్రచారం జోరుగా చేస్తున్నారు. కాంగ్రెస్, బీఆరెస్ నేతలను సింహం గుర్తు ఆందోళనకు గురిచేస్తుంది. చాప కింద నీరులా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేత పిల్లుట్ల రఘు ప్రచారం సాగిస్తున్నారు. అధికార, ప్రధాన ప్రతిపక్ష కాంగ్రెస్ అభ్యర్థులకు దీటుగా ప్రచారం చేస్తున్నారు. ప్రచార వేడి పెరుగుతుండడంతో ప్రజలు ఎవరిని ఆదరిస్తారో వేచి చూడాలి.

**గెలిపిస్తే ప్రతి ఒక్కరి సమస్య తీరుస్తా**
నియోజవర్గంలో ప్రజలందరూ మార్పును కోరుకొని నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలను ఆదుకున్న తనను సింహం గుర్తుపై ఓటేసి ఎమ్మెల్యే గెలిపిస్తే ప్రతి కుటుంబానికి అండగా ఉండి ప్రతి ఒక్కరి సమస్య ఊరి సమస్యను తీరుస్తానంటున్నారు రఘు. గత మూడు సంవత్సరాల కాలం నుంచి విద్య వైద్య ఆర్థికంగా ఆదుకుంటూ, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలకు దీటుగా తాను కూడా సొంత మేనిఫెస్టోను పెట్టానని ఎమ్మెల్యే గెలిచి అధికారంలోకి రాగానే రెండు సంవత్సరాల కాలంలో ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానని హామీ ఇస్తున్నారు. ప్రజలందరూ సహకరించి సింహం గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని పిల్లుట్ల రఘు కోరుతున్నారు. నియోజవర్గంలోని యువత, మహిళలు, గ్రామీణ ప్రాంతాల్లో రఘుకు మద్దతు బలంగా ఉంది. వారందరూ సింహం గుర్తుకే ఓటు వేస్తామని అంటున్నారు. రఘు గెలిస్తే తమ సమస్యలు తీరతాయని, ఏ పదవి లేకున్నా ఆయన ఎన్నో సేవలు చేశారని, ఎమ్మెల్యేగా గెలిపిస్తే.. తమ సమస్యలన్నింటిని ఆయన చూసుకుంటారని ప్రజలు చర్చించుకుంటున్నారు.







# పోలీసుల తనిఖీల్లో భారీగా మద్యం పట్టివేత

**మందమర్రి టౌన్, విశాల భారతి:** రాష్ట్రంలో ఎన్నికల దృష్ట్యా పోలీసు అధికారులు చేస్తున్న విస్తృత తనిఖీల్లో భాగంగా భారీగా మద్యం పట్టుబడ్డాయి. ఈ నేపథ్యంలో మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం సాయంత్రం పట్టణ అదనపు ఎస్ఐ హరిశేఖర్ తన సిబ్బందితో కలిసి దొరల బంగ్లా ఏరియాలో వెహికిల్ చెకింగ్ చేస్తూ ఉండగా రామకృష్ణాపూర్ మల్లికార్జున్ నగర్ కి చెందిన సందీప్ కుమార్ సింగ్ కారులో అక్రమంగా మద్యాన్ని రవాణా చేస్తుండగా పట్టుకొని అతని వద్ద నుండి 1,36,630 రూపాయలు విలువ గల భారతీయ నిర్మిత విదేశీ మద్యం 690 క్వార్టర్ బాటిల్స్ ను, కారును సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఎస్సై పి. చంద్రకుమార్ తెలిపారు.



# ఎన్నికలంటే ఐదొద్దుల పండుగ కాదు






- ఐదేళ్ల భవిష్యత్తు
- కాంగ్రెస్కు ఓటు వేసి రిస్కో పడొద్దు
- మంత్రి హరీశ్ రావు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** ఎన్నికలంటే ఐదొద్దుల పండుగ కాదు.. ఐదేళ్ల భవిష్యత్తని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని హరీశ్ రావు కోరారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్న హరీశ్ రావు.. ప్రకాశ్ గౌడ్ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మణికొండ ప్రాంతం గతంలో ఎలా ఉండేది.. ఇప్పుడెలా ఉందో స్థానికులు గమనించాలన్నారు. మణికొండలో నీళ్ల సమస్య అధికంగా ఉండేదని కేసీఆర్ వచ్చాక నీటి సమస్య లేకుండా చేశారని తెలియజేశారు. ఇప్పుడు ప్రజలకు నీళ్ల ట్యాంకులు కొనే పరిస్థితి తప్పిందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో నాలుగు రోజులకు ఒకసారి నీళ్లు వస్తాయని.. జల మండలి దగ్గర ధర్నాలు జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు.

రాష్ట్రంలో మంచి నీటి సమస్య లేకుండా చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమని హరీశ్రావు పేర్కొన్నారు. హైదరాబాద్లోనే కాదు.. రాష్ట్ర వ్యాప్తంగా శుద్ధి చేసిన మంచినీళ్లు ఇస్తున్నామన్నారు. కేసీఆర్ వచ్చాక కరెంటు కష్టాలు కూడా తీరాయన్నారు. కర్ణాటకలో పరిశ్రమలకు పవర్ హాలిడే ఉందని తెలంగాణలో కర్ణాటక మోడల్ అంటే కోతలు పెట్టడమా అని ప్రశ్నించారు. హైదరాబాద్లో కాంగ్రెస్ హయాంలో కత్తిపోట్లు, కర్ఫ్యూలే ఎక్కువ ఉండేవని.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక హైదరాబాద్ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. ప్రకాశ్ గౌడ్ మూడుసార్లు గెలిచినా వీసమెత్తు గర్వం లేదని.. హైదరాబాద్లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ గెలవదన్నారు. రేవంత్ రెడ్డి కొడంగల్లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్నారు. కాంగ్రెస్ వాళ్లందరు అబద్దాల కోరులు, కాంగ్రెస్ వాళ్లను నమ్మి ఓటేస్తే మోసపోతారని.. మహిళలంతా గంపగుత్తగా కేసీఆర్కు ఓటు వేయాలనుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్లో ఓడిపోయేవాళ్లు కూడా ముఖ్యమంత్రులే అని ఎద్దేవా చేశారు.

"ఎన్నికలంటే ఐదు రోజుల పండుగ కాదు.. ఐదేళ్ల భవిష్యత్తు ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి. బీఆర్ఎస్ పాలనలో కరెంట్, తాగు నీటి కష్టాలు తీరాయి. కాంగ్రెస్ హయంలో మూడు రోజులకు ఒక్కసారి మంచి నీళ్లు వచ్చేవి...ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. ప్రతి ఇంటికి శుద్ధి చేసి.. స్వచ్ఛమైన నీటిని అందించిన కేసీఆర్ను భారీ మెజారిటీతో గెలిపించి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలి." హరీశ్ రావు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి. తెలంగాణ కాంగ్రెస్ చేతుల్లో పడితే కుక్కలు చించిన విస్తరిలా అవుతుందని.. కాంగ్రెస్కు ఓటు వేసి రిస్కో పడొద్దని తెలిపారు. రాహుల్ గాంధీ హైదరాబాద్ నిరుద్యోగులకు అబద్దాలు చెపుతున్నారని.. అదే బెంగళూరులో నిరుద్యోగులతో మీటింగ్ పెడితే తన్ని తరిమేస్తారని విమర్శించారు. కర్ణాటకలో రాహుల్ గాంధీ చెప్పిన నిరుద్యోగ భృతి ఏమైందని? కర్ణాటకలో కొత్త గ్యారంటీ పక్కన పెడితే ఉన్నవి కూడా ఊడిపోయాయని తెలిపారు.



# రాష్ట్ర ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారు

- బీజేపీ ద్వారానే బంగారు తెలంగాణ
- యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్

**విశాలభారతి, ఆమనగల్లు:** తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందని, అలాంటి ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో యువకులు తగిన గుణపాఠం చెప్పాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. ఆదివారము కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు పట్టణ కేంద్రంలో బీజేపీ అభ్యర్థి తల్లోజు ఆచారికి మద్దతుగా ప్రజా దీవెన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉత్తరప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యానాథ్ పాల్గొన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని కల్వకుర్తి, వెల్దండ, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడుగుల, కడ్తాల్ మండలాల నుండి సుమారు 80వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం యోగి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలు బీజేపీ పాలన కోరుకుంటున్నారని, బీజేపీ ద్వారానే బంగారు తెలంగాణ సాధ్యమన్నారు. ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురుకొన్నారని బీజేపీ ప్రభుత్వం వచ్చాక ప్రజలకు సంక్షేమ పాలన అందుతుందన్నారు. ఉత్తరప్రదేశ్ తరహాలో అభివృద్ధి జరగాలంటే కెసిఆర్ పాలనను సాగనంపాలని, కల్వకుర్తి అభ్యర్థి తల్లోజు ఆచారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అంతకముందు ఆచారి మాట్లాడుతూ 40సంవత్సరాలుగా పార్టీలు మారకుండా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తున్నానని, ఒక్క సారి ఆశీర్వదించండి అని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నర్సింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు కండె హరిప్రసాద్, మున్సిపల్ పాలకవర్గం, ఆయా జిల్లా, మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేసీఆర్ ది బ్రిటీషర్ల విధానం

- స్వలాభం కోసమే జిల్లాల విభజన
- బామ్మర్దిని ఎమ్మెల్యే చేసేందుకు ఓ నేత మండలాన్ని లాక్కున్నడు
- చిన్న జిల్లాలను ఏర్పాటు చేయమని ఎవరడిగారు?
- బంట్రోతులుగా జిల్లా అధికారులు
- జిల్లాల విభజనపై శ్వేతపత్రం విడుదల చేయగలరా?
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**విశాల భారతి, స్టేట్బ్యూరో:**
ముఖ్యమంత్రి కేసీఆర్ ది విభజించి పాలించే బ్రిటీషర్ల విధానమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా కాకుండా.. ఆయన ఆలోచనలు, ఆ పార్టీ నాయకుల స్వలాభం కోసం జిల్లాల విభజన చేపట్టడమే దీనికి మంచి ఉదాహరణగా కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈమేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన ఆదివారం నాలుగో బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రంలో జిల్లాల విభజన జరుగుతుంటే ఒక ప్రజాప్రతినిధి పక్క జిల్లాలోని మండలాన్ని తన జిల్లాలో బలవంతంగా కలిపేసుకున్నారని, కారణం అన్వేషిస్తే.. భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజన జరిగినా సదరు మండలంలో స్థిరపడిన తన బావమరిదిని ఎమ్మెల్యేగా నిలబెట్టేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకేనని తెలిసిందని లేఖలో ప్రస్తావించారు. చాలామంది ప్రజాప్రతినిధులు భూములను బినామీ పేర్లతో కొని జిల్లాలను ఏర్పాటు చేయించుకున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు చాలా జిల్లాల కార్యాలయాలు ఆయా భూములకు దగ్గర్లోనే వెలిశాయని ఆయన తెలిపారు. అసలు చిన్న జిల్లాలను ఏర్పాటు చేయమని సీఎం కేసీఆర్ ను ఎవరడిగారని కిషన్ రెడ్డి లేఖ ద్వారా ప్రశ్నించారు. ఇదే ఇప్పుడు తెలంగాణ ప్రజలను తొలుస్తున్న మిలియన్ డాలర్ల ప్రశ్నగా ఆయన చెప్పుకొచ్చారు. ఉదాహరణకు పాత పాలమూరు జిల్లాను తీసుకుంటే, ఈ జిల్లా.. పాల్మాకుల నుంచి రాజోలు వరకు యాసగొంది నుంచి నల్లమల వరకు సరిహద్దులు కలిగి ఇంచుమించు ఈశాన్య రాష్ట్రాల్లోని ఒక రాష్ట్రమంత సైజు ఉండేదని, అక్కడ ఉండే మంత్రులు, ఎమ్మెల్యేలు అంత పెద్ద జిల్లాకు ప్రజాప్రతినిధులమని మురిసిపోయేవారని ఆయన చెప్పారు. ఇది ఆ నేతల ఆధిపత్యం తగ్గించేందుకు కేసీఆర్ పన్నిన కుట్ర అని వారికి అర్థం కాలేదని కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు. కేసీఆర్ తన అనుచరుడైన ఓ ప్రముఖ వ్యక్తికి కావాల్సిన సహకారం అందించేందుకు రంగారెడ్డి జిల్లాను, పాలమూరు జిల్లాను హత్య చేసి కొత్త రంగారెడ్డి జిల్లాను సృష్టించారని విమర్శలు చేశారు. ఇది ప్రజలకు అర్థం కాకుండా బీఆర్ఎస్ నేతలతోనే కేసీఆర్..



ఎక్కడికక్కడ ఆందోళనలు జరిపించారని కిషన్ రెడ్డి విమర్శలు చేశారు. విభజన కూడా అశాస్త్రీయంగా జరిగిందని, నగర శివార్లలోని శంకర్పల్లిని 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న సంగారెడ్డి జిల్లాలో కలపకుండా సుదూరంలో ఉన్న శంషాబాద్ పరిసర ప్రాంతాల్లోని రంగారెడ్డిలో కలిపేశారని ఆయన పేర్కొన్నారు. జిల్లాలను చిన్న సైజులోకి మార్చి ఆయా మంత్రులను చిన్న ప్రాంతాలకే.. పరిమితం చేయడానికి కేసీఆర్ పన్నిన పెద్ద వ్యూహమే ఈ చిన్న జిల్లాల ఏర్పాటు అంటూ విమర్శలు చేశారు. జిల్లా అధికారులు దీర్ఘకాలిక ప్రణాళికతో కాకుండా.. స్కీములు అమలు చేసే బంట్రోతులుగా మారారని పేర్కొన్నారు. అధికార వికేంద్రీకరణ పేరుతో జిల్లాల్లో జరిగిన విభజన వల్ల ప్రభుత్వంలో లంచగొండితనం భయంకరంగా పెరిగిందని, ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేవలం ఎన్నికల్లో గెలిచేందుకు అనుకూలంగా జిల్లా సరిహద్దులు సృష్టించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలు విభజించినట్లుగా జోన్లనూ విభజించారని, సీఎంకు కావాల్సిన అధికారులు, ఉద్యోగులను అన్ని జిల్లాల నుంచి హైదరాబాద్కు రప్పించుకున్నారని పేర్కొన్నారు. 10 జిల్లాలను 33 జిల్లాలుగా మార్చి ప్రజలను గాలికి వదిలేశారని విమర్శలు చేశారు. జిల్లాల విభజనపై సీఎం కేసీఆర్ శ్వేతపత్రం విడుదల చేయగలరా? అని కేంద్ర మంత్రి ప్రశ్నించారు. లేదంటే హైకోర్టు సిట్టింగ్ న్యాయ విచారణకు ఆదేశించగలరా? అని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు.



# బీఆర్ఎస్ పై జేపీ నడ్డా ఫైర్

- ప్రతి స్కీమ్ లో అవినీతి
- కాంగ్రెస్ ది కూడా అదే పరిస్థితి
- రాఫెల్, కామన్ వెల్త్, 2జీ, 3జీ స్కామ్ కు పాల్పడింది
- బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**స్టేట్ బ్యూరో విశాల భారతి:** బీఆర్ఎస్ ప్రతి ఎమ్మెల్యే అవినీతిపరుడని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆరోపించారు. ఎర్రగడ్డలో ప్రధాని మోడీ మాన్ కీ బాత్ 107 వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ. నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి స్థానిక ప్రజలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా జేపీ నడ్డా మాట్లాడుతూ తెలంగాణ సర్కారు ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ పార్టీ అవినీతిమైందని విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ పార్టీ రాఫెల్, కామన్వెల్త్, 2జీ, 3జీ పేరుతో అవినీతికి పాల్పడిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని, కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కు ఏటీఏంలా మారిందని విమర్శించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద 4 కోట్ల ఇళ్లు నిర్మించామని, ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకాన్ని కేసీఆర్ ఇక్కడ అమలు చేయడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తానని మోసం చేశారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు అవినీతి పార్టీలు అని ఆరోపించారు. రాష్ట్రంలో భాజపా అధికారంలోకి వచ్చాక ఉజ్వల యోజన పథకం కింద ప్రతి ఏడాది ఉచితంగా 4 సిలిండర్లు, ఎరువులు సబ్సిడీకి అందిస్తామని హామీ ఇచ్చారు.





# ఇటే ఉంటాం.. కానీ ఓటు మాత్రం ఆమెకే వేస్తాం..

- పోరుగడ్డ పాలకుర్తిలో రసవత్తర రాజకీయం.
- పార్టీ నుంచి రాలేకపోతున్నాం.. కానీ సపోర్టు ఆమెకే.
- యశస్వినికి రెడ్డికి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల మద్దతు.

**పాలకుర్తి, విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా మారుతోంది. రోజు రోజుకూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డికి ప్రజల నుంచి అనూహ్య మద్దతు లభిస్తోంది. ఆమె ఎక్కడికి వెళ్లినా జనం నీరాజనాలు పలుకుతున్నారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీలోకి ఊహించని విధంగా వలసలు పెరుగుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి పెద్ద ఎత్తున నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. అయితే కొంతమంది బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పార్టీని వీడటానికి సంశయిస్తున్నారు. దీనికి ఎన్నో కారణాలు ఉన్నప్పటికీ ప్రధానంగా మంత్రి నియంతృత్వ పోకడను చూసి వారంతా జంకుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వారు పార్టీనుంచి బయటకు రావడంలేదని సమాచారం అందుతోంది. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన చాలా మంది నేతలు, కార్యకర్తలు యశస్విని రెడ్డికి అంతర్గతంగా మద్దతు పలుకుతున్నట్లు తెలుస్తోంది. తమ ఉనికి బయట పడకుండా యశస్విని రెడ్డికి తమ మద్దతు పలుకుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే తాజా పరిస్థితులను చూసి మంత్రి ఎర్రబెల్లికి ముచ్చెమటలు పడుతున్నాయని, అందుకే ఆయన ప్రసంగాల్లో భయం కనిపిస్తోందని చర్చ నడుస్తోంది.

**ప్రియాంక గాంధీ సభతో మారిన పరిస్థితులు**

ఇటీవల తొర్రూరులో నిర్వహించిన కాంగ్రెస్ జయభేరి సభకు ఆ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ హాజరయ్యారు. ఈ సభకు లక్షా 20 వేలకు పైగా జనం హాజరైనట్లు కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఈ సభలో మాట్లాడిన ప్రియాంక గాంధీ తనదైన శైలిలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుపై విమర్శలు గుప్పించారు. దేశంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయే అని కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపారు. అలాగే ఝాన్సీరెడ్డి కుటుంబం గురించి బాగా మాట్లాడారు. ఈక్రమంలోనే ప్రియాంక గాంధీ పర్యటన తర్వాత పాలకుర్తిలో వార్ వన్ సైడ్ అయ్యిందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఈ సభతో యశస్విని రెడ్డి భారీ విజయం సాధించబోతున్నారని, కనీసం 20 వేలకు పైగా మెజారిటీ వస్తుందనే ధీమాను కాంగ్రెస్ పార్టీ నేతలు వ్యక్తం చేస్తున్నారు. ఇక ఇదే పరిస్థితి బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల్లో కనిపిస్తోంది. బయటికి తమ నేత ఎర్రబెల్లి మళ్లీ గెలుస్తున్నాడని చెబుతున్నప్పటికీ లోలోపల మాత్రం యశస్విని రెడ్డి గెలుపు ఖాయం అని తమలో తామే చర్చించుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే చాలా మంది యశస్విని రెడ్డికి అంతర్గతంగా మద్దతు పలుకుతున్నట్లు తెలుస్తోంది. ఎర్రబెల్లి దయాకర్ రావును మూడుసార్లు గెలిపించామని, ఈ సారి కాంగ్రెస్ అభ్యర్థికే ఓటేస్తామని వారు చెబుతున్నట్లు సమాచారం అందుతోంది.

**ప్రతి ముగ్గురిలో ఇద్దరు యశస్వినికే మద్దతు**

ఇక నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి, ఆ పార్టీ నియోజకర్గ ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే వారికి ప్రజల నుంచి ఘన స్వాగతం లభిస్తోంది. ఎక్కడికి వెళ్లినా జనం తండోపతండాలుగా తరలివస్తున్నారు. వారి ప్రసంగాలను శ్రద్ధతో వింటున్నారు. ఈ నేపథ్యంలోనే నియోజకవర్గంలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు ఓటర్లు యశస్విని రెడ్డికే మద్దతు పలుకుతున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. కటింగ్ షాపులు, టీ కొట్టులు, మార్కెట్లు.. ఇలా జనం ఎక్కడ గుమిగూడినా ఎవరు గెలుస్తున్నారంటే ఎవరు గెలుస్తున్నారంటూ ఇంట్రెస్టింగ్ డిబేట్ నడుస్తోంది. దాదాపు మెజారిటీ ఓటర్లు యశస్విని రెడ్డియే గెలవబోతుందంటూ తమలో తాము చర్చించుకుంటున్నారు. ఇక కాంగ్రెస్ నేతలు కూడా ఈ ఒక్కసారికి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలంటూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. మరి పాలకుర్తిలో గెలిచేది ఎవరో తెలియాలంటే డిసెంబర్ 3వ తారీఖు వరకు ఆగాల్సిందే.





# తాగుబోతుల తెలంగాణగా మార్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం

అధికారంలోకి రాగానే బెల్ట్ షాపులను రద్దు చేస్తాం...
బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి..

**చిగురుమామిడి, విశాల భారతి:** మాటల్లో బంగారు తెలంగాణ కేసీఆర్ది.. చేతల్లో మంచి తెలంగాణ నిర్మించే బాధ్యత బీజేపీది అని హుస్నాబాద్ అసెంబ్లీ అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. మండల కేంద్రంలో ఆయన రోడ్ షో ను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ బీజేపీని ఆశ్వీరదిస్తే.. ప్రధానమంత్రి మోదీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ అండతో రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ బెల్టుషాపులు ఏర్పాటు చేసి తాగుబోతుల తెలంగాణగా మార్చారని దుయ్యబట్టారు. ఫలితంగా ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నాయని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లోనే నియోజకవర్గంలోని అన్ని బెల్ట్ షాపులను రద్దు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, బిజెపి హుస్నాబాద్ ఎన్నికల ఇన్చార్జ్ దివాకర్ రెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పోలోజు సంతోష్, పైడిపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు, వంగర మల్లేశం, పొన్నం శ్రీనివాస్, అచ్చ రవీందర్, ముంజ చంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు బుధర్తి మహేందర్, రఘునాథ చారి చంద్రశేఖర్, కందిశంకర్, విశ్వకర్మ మండల కన్వీనర్, గొల్లపల్లి చారి, బూత్ అధ్యక్షులు దొంత కరుణాకర్, రాజమల్లు, సాయి ప్రశాంత్, గొల్ల సంపత్ తిరుపతి పెసరి హరీష్, యువమోర్చా మండల నాయకులు దాసరి హరికృష్ణ బొల్లి రమేష్ ప్రసాద్ అజయ్ రెడ్డి శ్రీనివాస్ ఉన్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి చేరికల

**నూతనకల్ విశాల భారతి:**ఎడవెల్లి గ్రామం నుండి మాజీ సర్పంచ్ మర్రు ప్రసాద్ రావు బయ్య గంగయ్య టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు . తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ వారికి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వీరితోపాటు భయ్యా వెంకన్న బొడ్డు సైదులు బయ్య గణేష్ తదితరులు టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లుగా తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలకు సరైన స్థానం లేదని కాబట్టి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్ని విధాల గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలని వాళ్ళు ఆరాంశించారు 30వ తారీఖున జరిగే శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయితి గుర్తుపై ఓటు వేసి మందుల సామేలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ కళ్యాణ్ కృష్ణారెడ్డి గణేష్ మహేష్ రెడ్డి బయ్య నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలందరు ఏక తాటిపైకి రావాలి

- రాజకీయంగా మాదిగల ఉనికిని చాటాలి
- ఇందిర గెలుపు మాదిగల ఆత్మగౌరవానికి సంబంధించిన విషయం
- దళిత జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్..



**జఫర్ గడ్ విశాల భారతి :** మాదిగల అస్తిత్వాన్ని కాపాడు కోవడానికి, మాదిగల రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి నియోజకవర్గంలోని మాదిగలందరు ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ దళిత నేతలు, దళిత జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలు బినా బిఆర్ఎస్,బిజెపి పార్టీలు అత్యధిక జనాభా,ఓటర్లు కలిగిన మా మాదిగ సామాజిక వర్గాన్ని కాదని ఎస్సి ఉపకులాల వారికీ ఇవ్వడాన్ని తప్పుబట్టారు.మాదిగలను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్నీ నియోజకవర్గ మాదిగలందరు గ్రహించాలని కోరారు. రాష్ట్ర మంత్రి వర్గంలో కూడా మాదిగలకు స్థానం కల్పించకుండా, మాదిగలను విస్మరించిన పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.మన మాదిగ సామాజికవర్గానికి సంబంధించిన సింగపురం ఇందిరను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాల్సిన అవసరం ఉంది.మనకు అవకాశాలు కల్పించిన వారికీ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నియోజకవర్గంలో సింగపురం ఇందిరను గెలిపించుకోకపోతే మన మాదిగల అస్తిత్వం, రాజకీయ మనుగడ ప్రమాదంలో పడే అవకాశం ఉందని అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ ఎలక్షన్స్ రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న పోరాటం కాదని,మన ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని అన్నారు. ఇందిరా గెలుపు మన మాదిగల మన ఆత్మగౌరవం అని అన్నారు. సింగపురం ఇందిరను గెలిపించుకునేందుకు మాదిగలందరు ఏకతాటిపైకి రావాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సేల్ అధ్యక్షులు ఇల్లందుల బాబు, దానియల్ మహారాజ్, మరపెల్లి బాబు,తీగారం ఉప సర్పంచ్ అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం

**భద్రాచలం విశాల భారతి:** ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల మేరకు గుండాల పంచాయతీలో గల గుండాల గ్రామం లోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఉపసర్పంచ్ తోట శశికుమార్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి రాజ్యాంగ నిర్మాతకు ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా నాయకులు కురినాల వెంకటేశ్వర్లు గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి వైఎస్ఆర్సిపి మండల నాయకులు శీలం నాగేశ్వరరావు అంబేద్కర్ విగ్రహ దాత గంపల శ్రీను సచివాలయ కన్వీనర్ కాకాని సురేష్, ముక్తిబోయిన రఘురామ్, సీనియర్ నాయకురాలు రెడ్డిమల్ల సావిత్రి,గృహారద సారధి ముక్కు కల్పన,నెర్రిబోయిన సందీప్ విచ్చేసి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు గ్రామస్తులు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సైదులు బిఆర్ఎస్ లో చేరిక

**నడిగూడెం విశాలభారతి:**మండలంలోని శ్రీరంగాపురం గ్రామానికి చెందిన 20 కుటుంబాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బండారు గురవయ్య ఆధ్వర్యంలో కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ పార్టీ కార్యాలయంలో పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో లంజపల్లి సైదులు రెడ్డిపల్లి నాగయ్య లంజపల్లి కోటయ్య పెదమర్తి శ్రీకాంతు రాంబాబు లంజపల్లి సైదమ్మ గోపాల్ దాస్ పుల్లమ్మ చింత మరియమ్మ నూక పొంగు నాగరాణి లంజపల్లి బుచ్చమ్మ లు ఉన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేశ్వరరావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వరరావు మాజీ సర్పంచ్ వీరబాబు కృష్ణయ్య శ్రీనివాసు పుల్లయ్య గురుస్వామి అపసాబు బండారి వెంకటేశ్వర్లు సందీప్ నాగరాజు సైదులు తదితరులు పాల్గొన్నారు



## మందుల సామేల్ నిరుద్యోగ యువత సామాజిక కార్యకర్తల సంపూర్ణ మద్దతు

**శాలిగౌరారం విశాలభారతి:**శాలిగౌరారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామెల్ కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు నిరుద్యోగ యువకులు సామాజిక కార్యకర్తలు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్తలు బత్తిని అనిల్, యంపల్ల పంరుషోత్తం రెడ్డి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన మందుల సామెల్ ను గెలిపించుకోవాలన్నారు. ఈ పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేసిందని నియోజకవర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే ఇసుక మాఫియాను కొనసాగిస్తూ ప్రకృతి పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాడన్నారు. ఈ ప్రజా వ్యతిరేక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే మందుల సామేలు చెయ్యి గురుపై ఓటు వేసి గెలిపించాలని తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలందరినీ కోరారు. ఈ అసెంబ్లీ ఎన్నికలలో మందుల సామేలుకే మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు నిరుద్యోగ యువకులు మర్రి ఉపేందర్ ,కప్పల మహేష్,బత్తిని మల్లేష్, రాకేష, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల మద్దతు గాదరి కిషోర్ కుమార్కె

**తుంగతుర్తి నియోజకవర్గం మాదిగ జేఏసీ అధ్యక్షులు పేరాల ప్రవీణ్**



**నూతనకల్ విశాల భారతి:**తుంగతుర్తి నియోజకవర్గం లో అభివృద్ధి కొనసాగాలంటే , సంక్షేమ పథకాలు ఏ ఆటంకం లేకుండా కావాలి అన. మళ్లీ గాధర్ కిషోర్ కుమార్ ముచ్చట గా మూడో సారి ఎమ్మెల్యేగా గెలిపిచాలి అని తుంగతుర్తి నియోజకవర్గం మాదిగ జేఏసీ అధ్యక్షులు పేరాల ప్రవీణ్ అన్నారు . ఆదివారం పత్రిక సమావేశంలో వారు మాట్లాడుతు .తెలంగాణ రాష్ట్ర ఏర్పడకు ముందు ఏర్పడిన తర్వాత జరిగినటువంటి అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు మనకు కండ్లకు కట్టినట్టు కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర లో ఉమ్మడి నల్గొండ జిల్లాలో తిరుమలగిరి మండలం దళిత బంధు పైలెట్ ప్రాజెక్టు చేర్చడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి తుంగతుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే గా గాదరి కిషోర్ కుమార్ ని గెలిపిస్తే మొత్తం తుంగతుర్తి నియోజకవర్గంలో ఉన్న దళిత కుటుంబాలకు దళిత బంధు చేస్తా అనడం జరిగింది అని గుర్తు చేశారు. ఆడపిల్లలకు కళ్యాణ్ లక్ష్మి , రైతు బీమా, రైతు బంధు, ఆసరా పింఛను, కార్యక్రమాలలో అన్ని విషయాలలో తుంగతుర్తి నియోజకవర్గం అగ్రభాగం నిలబడ్డది.కాబట్టి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు మూడో సారి గాదరి కిషోర్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని.మాదిగ యూత్ జేఏసీ తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు పేరాల ప్రవీణ్ కుమార్ కోరారు.



## లింగాయత్ లింగ బజ సంఘం అధ్యక్షునిగా వల్లెం శేఖర్

**సూర్యాపేట విశాలభారతి:** సూర్యాపేట జిల్లా లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సంఘం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. సంఘం జిల్లా అధ్యక్షునిగా వల్లెం శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా సంకరిశెట్టి పరమేశ్వర్, జిల్లా గౌరవ అధ్యక్షులుగా ఉమామహేశ్వరుని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఈశ్వరయ్య, శ్రీశైలం, బత్తుల మల్లికార్జున్, సోమేశ్వరి, సిద్ధప్ప, శంకర్ ప్రసాద్, సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



## రామచంద్రనాయక్ గెలుపు కై గ్రామ గ్రామన బైక్ ర్యాలీ

- డోర్నకల్ గడ్డమీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం
- కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్..

**మహబూబాబాద్ విశాల భారతి:** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లోని వివిధ గ్రామం మరియు బంచరాయితండ లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జోరుగా బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం గ్రామ గ్రామాల్లో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ రామచంద్ర నాయక్ గెలుపే లక్ష్యంగా బంచరాయితండ నుండి బంగారిగూడెం, మీదిగా చౌల్ల తండా పెద్ద తండా మరియు వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆరో గ్యారెంటీ పథకాల గురించి బైక్ మీద నినాదాలతో ప్రతి ఒక్కరిని వినబడేటట్టుగా నినాదాలు ఇచ్చారు. డాక్టర్ రామచంద్రనాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ఎన్నికల ఆరు గ్యారెంటీ కార్డులను హామీ పథకాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. రెడ్డినాయక్ ని గడ్డించే విధంగా ప్రతి కార్యకర్త ప్రతిన పునాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్నం, రామారావు, కృష్ణ, సేట్యీ, చందు, సూర్య, బద్రు, భాస్కర్, విజ్జు, వీరన్న, బాలు, బొజ్జ, మోహన్, రమేష్, అప్పారావు, వసంత్, చిరు, చింటూ, గొప్ప, శంకర్, బాల్ సింగ్, అర్జున్, అనిల్, చిన్న, బన్నీ, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## అధికార పార్టీకి శ్రీరంగారెడ్డి రాజీనామా

- పదిమంది సర్పంచులతో ఐదుగురు ఎంపీటీసీ లతో 40 మంది వార్డు సభ్యులు కాంగ్రెస్ లో చేరిక
- మాజీ ఎంపీ రామ సాయం సురేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరిక.

**మహబూబాబాద్ విశాల భారతి:** డోర్నకల్ నియోజకవర్గ రాజకీయ సుదీర్ఘ అణుబాషాలి ఎడ్జెర్ల గ్రామానికి చెందిన రాజకీయ ప్రముఖులు రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు శ్రీ రంగారెడ్డి అధికార టిఆర్ఎస్ కు రాజీనామా చేసి మాజీ ఎంపీ రామసాయం సురేందర్ రెడ్డి సమక్షంలో ఈరోజు చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో డాక్టర్ రామచంద్రనాయక్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని భారీ మెజారిటీతో గెలిపిస్తామని డోర్నకల్ నియోజకవర్గంలో తిరిగి కాంగ్రెస్ ను తీసుకువస్తామని వారన్నారు.



## పెన్షనర్స్ భవన్ లో సామూహిక జన్మదిన వేడుకలు

**కోదాడ విశాల భారతి:**సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కెఆర్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ భరత రావులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నవంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కోరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై లక్ష్మీ నరసయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్ రావు , వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.





## డిఎస్ రెడ్యానాయక్ గెలుపు కోసం ప్రత్యేక పూజలు

**మహబూబాబాద్ విశాల భారతి:** కురవి మండలం గుండ్రాతి రెడ్యానాయక్ గెలుపు కోరుతూ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు గుండ్రాతిమడుగు గ్రామంలో జడ్పిటిసి శ్రీ బండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ జంగిలి హరి ప్రసాద్ అధ్యక్షతన డోర్నకల్ నియోజకవర్గ భారాస అభ్యర్థి అభివృద్ధి ప్రదాత డిఎస్ రెడ్యానాయక్ గెలుపు కోరుతూ గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఇంటింటా తిరిగి ప్రచారం చేస్తూ అభివృద్ధి ప్రదాత డిఎస్ రెడ్యానాయక్ కారు గుర్తు మూడో నెంబర్ పై అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. వారి వెంట వార్డు సభ్యులు మిరియాల రాంబాబు, బస్వఉపేందర్, అసోదురాజు గ్రామ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, సోమ నరసింహ రెడ్డి, పత్తి వెంకన్న, మైసయ్య ,జనగాం మల్లేష్, కేతం రామన్న, వేల్పుల ఉపేందర్, జంగిలి శంకర్, వెంకట చారి, దాసరి సురేష్, అబ్బ గాని నాగేష్, దాసరి మురళి, పనికర శ్రీనివాస్, లింగాల నరేష్, మిరియాల మల్లేష్, మాచర్ల సందీప్ ,చిలుముల నాగేష్, జమ్ముల విజయ్, జక్క కొమరుమల్లు ,పోలోజు యాదగిరి ,రాగం వెంకన్న, రాగం రామచంద్రు, నిమ్మచెట్టి నాగన్న, రాగం రవి ,రాగం వీరేష్, పేరం భద్రయ్య, గుత్ప మురళి తదితరులు పాల్గొన్నారు.



## మిర్చి పంటలు అంత చిక్కని వ్యాధి

**వాజేడు విశాలభారతి:** వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీలో బట్టి రవీందర్ అనే మిర్చి రైతు రెండు ఎకరాల మిర్చి పంట వేశాడు పంట చేతికొస్తుంది అన్న సమయంలో అంతుచిక్కని వ్యాధి పంటకు సోకింది ఎన్ని రకాల మందులు కొట్టినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఎకరం మిర్చి చెన్ను మొత్తం పీకేశాడు లక్షల రూపాయలు మిర్చి పంటపై పెట్టుబడి పెట్టినప్పటికీ అంతు చిక్కని వ్యాధితో పంట నాశనం అవ్వడంతో ఆ రైతు కుటుంబం కన్నీరు మున్నీరై ఏడుస్తున్నారు మండల కేంద్రంలోని అనేక గ్రామాల్లో ఇదే వ్యాధితో చాలామంది రైతుల పంటలు నాశనమైనప్పటికీ ఏ ఒక్క మండల వ్యవసాయ అధికారి కన్నెత్తి కూడా చూడటం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా సంబంధించిన వ్యవసాయ అధికారులు పంటను పరీక్షించి ఆ వ్యాధికి సంబంధించిన మందుల పై రైతులకు అవగాహన కల్పించినట్లు అయితే మిర్చి పంటకు సోకే వ్యాధిని అరికట్టవచ్చని రైతుల ఆలోచన చేస్తున్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన ప్రముఖ పారిశ్రామికవేత్త

**కూనూరు సాయికుమార్ గౌడ్**

**రామన్నపేట విశాల భారతి:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల పరిధిలోని దుబ్బాక గ్రామానికి చెందిన గుండాల హంసమ్మ నర్సింహా దంపతుల చిన్నారుల నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ పారిశ్రామికవేత్త కూనూరు సాయికుమార్ గౌడ్ హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూనూరి రాజు, గోషిక వెంకటేష్, ఎండి మెహిన్, జెల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల దృష్ట్యా ఓటర్లు నిభందనలు పటించాలి

- స్థానికేతరులు, ఓటరు కానీవారు గ్రామాల్లో, వార్డుల్లో ఉండొద్దు
- కొత్తవ్యక్తులకు ఇండ్లల్లో, లాడ్జ్ లనందు ఆశ్రయం ఇవ్వరాదు.
- సూర్యాపేట జిల్లా ఎస్పీ, రాహుల్ హెగ్డే ఐపిఎస్.



**సూర్యాపేట విశాలభారతి:** ఎన్నికల సమయం సమీపిస్తున్నందున 28వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల రోజైన 30వ తేదీ సాయంత్రం వరకు ముందస్తుగా జిల్లా వ్యాప్తంగా 48 గంటల నిభందనలు అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపినారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరగనున్న రోజు ముందు 48 గంటల నుండి నిబంధనల ప్రకారం స్థానికేతరులు, ఓటర్లు కానివారు గ్రామాల్లో, వార్డుల్లో ఆశ్రయం తీసుకుని ఉండరాదని వెల్లడించారు.హోటల్స్, లాడ్జ్ ల నందు కొత్త వ్యక్తులను ఉండనివ్వవద్దు, కొత్త వ్యక్తులకు గ్రామాల్లో ఆశ్రయం కల్పించవద్దు అని తెలిపినారు. అలాగే ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం మద్యం దుకాణాలు సైతం మూసివేయాలని అన్నారు. దీనిలో భాగంగా 72 గంటల ముందు నుండి ముమ్మరంగా పోలీసు తనిఖీలు నిర్వహిస్తూ గ్రామాలు, పట్టణాలు, వార్డ్స్ నందు నిశితమైన నిఘా ఉంచుతున్నామని, కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. పారామిలిటరీ సిబ్బందితో గ్రామాల్లో ఏరియా డామినేషన్, ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తున్నామని,హోటల్స్, లాడ్జ్ లు, ఆశ్రయ కేంద్రాలు తనిఖీ చేస్తాం అని అన్నారు. కొత్త వ్యక్తుల సమాచారాన్ని పోలీసు వారికి ఇవ్వాలని కోరినారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన, నిభందనలు ఉల్లంఘించిన కఠిన చర్యలు తప్పవు అని ఎస్పీ హెచ్చరించారు.



## పాలకుర్తిలో ఖాళీ అవుతున్న కారు పార్టీ

**ఝాన్సీరెడ్డి సమక్షంలో భారీగా చేరికలు**

**పాలకుర్తి విశాల భారతి:** మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుకు షాకుల మీద షాకులు తగులుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి వరుసపెట్టి నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ లోకి వెళ్తున్నారు. తాజాగా మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామ బీఆర్ఎస్ కు చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఓరుగంటి భాస్కర్, మల్యాల సోమరాజు, మజ్జిగ భాస్కర్, జెట్టి కుమార్, దయ్యాల నరేష్, దయ్యాల వెంకటేష్, దయ్యాల వినయ్, మజ్జిగ కృష్ణ,మజ్జిగ అశోక్, గూడ రవీందర్,బొడిగే అంజయ్య, నోముల వేణు యాట రాజు, ఓరుగంటి బిక్షపతి, ఆనంతోజు అజయ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ లో బీసీలకు గౌరవం లేదని, వాళ్లను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటర్లుగా మాత్రమే చూస్తూ అవమానిస్తున్నారని ఆరోపించారు. పార్టీలో చేరినవాళ్లను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు.అనంతరం పార్టీలో చేరిన ఓరుగంటి భాస్కర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కు చెందిన గ్రామ సర్పంచ్ భర్త పర్శరాములు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ గ్రామస్థులను, కార్యకర్తలను ఇబ్బందిపెడుతున్నారని అన్నారు. తాను సర్పంచ్ కాదని, సర్పంచ్ భర్త మాత్రమేననే విషయాన్ని పర్శరాములు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ ఎన్నికల్లో యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు.



## ఎన్నికల ప్రచార జోరులో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం

- గులాబీ మయమైన కోదాడ పట్టణం
- పూల దండలతో, మంగళహరతులతో బొల్లంకు ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్
- మాజీ ఇంచార్జ్ శశిధర్ రెడ్డి

**కోదాడవిశాల భారతి:** కోదాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతానని టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ కోదాడ పట్టణంలో ప్రచార కార్యక్రమం సందర్భంగా అన్నారు. ప్రజలు ప్రచారంలో హారతులతో పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు కావడంతో ప్రజలు రాజకీయాలకు అతీతంగా బీఆర్ఎస్ పార్టీని విశ్వసిస్తున్నారని తెలంగాణ ప్రజలు అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నారని సంక్షేమ విషయంలో అధినేత కెసిఆర్ రాజీపడే ప్రసక్తి లేదని పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలు నమ్మి ప్రజలు మోసపోవద్దని అభివృద్ధిని చూసి ఓటు వేయాలని, ఐదు సంవత్సరాల నుండి అహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడుతూ కష్టనష్టాల్లో నియోజకవర్గానికి తోడుగా ఉంటున్నానని అన్నారు. నియోజకవర్గం మనకు శ్రీరామరక్ష అని బిఆర్ఎస్ పార్టీ నాకు రెండోవసారి అవకాశం ఇచ్చినందున మీరందరూ నన్ను ఆశీర్వదించి మరొకసారి నవంబర్ 30న కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ వెంపటి పద్మా మధుసూదన్, టౌన్ పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, పట్టణ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## నాటు వేసే చేతులతో ఓటు వేయండి

**స్వతంత్ర అభ్యర్థి బెల్లంకొండ నవీన్ గౌడ్**

**మునగాల విశాల భారతి:** నాటు వేసే చేతులతో ఓటు వేసి అసెంబ్లీకి పంపాలని కోదాడ నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి బెల్లంకొండ నవీన్ గౌడ్ మహిళలను కోరారు. మండల పరిధిలోని ఆకుపాముల, మునగాల గ్రామాలలో వినూత్న ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకపోవటం మూలంగా నిరుద్యోగులు హమాలి పని చేస్తున్నారు అని అన్నారు. మహిళ నిరుద్యోగి నాటు పని చేసుకుంటున్నారు. అని అన్నారు. వీటికి కారకులైన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించి నిరుద్యోగి సత్తా చూపించాలని మహిళా నిరుద్యోగులను అభ్యర్థించారు. ఇకనైనా యువత మేలుకొని మీ అమూల్యమైన



ఓటును డోర్ బెల్ గుర్తుకు వేసి అసెంబ్లీకి పంపాలని కోరారు.

## కార్మిక సంక్షేమ ప్రభుత్వం బీఆర్ఎస్

- భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటా
- దేశం అబ్బురపడేలా సూర్యాపేట అభివృద్ధి చేస్తా
- కెసిఆర్ పాలనలో అని రంగాలకు ప్రాధాన్యం
- ఆశీర్వదించండి తలెత్తుకునేలా చేస్తా
- సందడిగా ఆత్మీయ సమ్మేళనాలు
- మంత్రి జగదీశ్ రెడ్డి కి మద్దతుగా ఏకమవుతున్న సబ్బండవర్గాలు



**సూర్యాపేట విశాలభారతి:** దేశ ప్రజలు అబ్బురపడేలా సూర్యాపేట ను అభివృద్ధి చేస్తానని సూర్యాపేట బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో సూర్యాపేట ను అభివృద్ధి చేసిన జగదీషు నీకే మా మద్దతు అంటూ, కార్మిక, కుల, వృత్తి, ఉద్యోగ, వ్యాపార సంఘాల తోపాటు సబ్బండ వర్గాలు ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని మంత్రి జగదీష్ రెడ్డికి మద్దతు తెలుపుతున్నారు. సూర్యాపేట లో పట్టణానికి చెందిన గోల్డ్ వ్యాపారులు, భానుపురి భవన నిర్మాణ కార్మికులు, ముదిరాజు సోదరుల ఆత్మీయ సమ్మేళనాలకు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి తనకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కార్మికులకు చేతినిండా పని కడుపునిండా తిండి పెడుతున్న పార్టీ బిఆర్ఎస్ అన్నారు. కెసిఆర్ పాలనలో అన్ని రంగాలకు ప్రాధాన్యం ప్రాధాన్యం లభించిందన్నారు. రోజురోజుకు విస్తరిస్తున్న సూర్యాపేట పట్టణం, రాబోయే ఐదేళ్లలో ఉన్న పట్టణానికి రెండింతలు అవడం ఖాయమన్నారు. సూర్యాపేటలో అదుపులో శాంతిభద్రతల కారణంగానే ప్రపంచ స్థాయి వ్యాపార సంస్థల పట్టణానికి క్యూ కడుతున్నాయి అన్నారు. గతంలో సూర్యాపేటలో వ్యాపారాలు చేసుకోవాలంటే బెదిరింపులు, రౌడీ మామూళ్ల తొ వ్యాపారులు పారిపోయే వారని అన్నారు. మళ్లీ అదే నాయకుడు తనకు ఓటేయాలని ప్రజలలోకి రావడం హాస్యాస్పదం అన్నారు. పొరపాటున ఓటు వేస్తే మళ్లీ పాత రోజులు పునారవృతం కావడం ఖాయం అన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే తనకు ఓటు వేసిన వారు తలెత్తుకొని గర్వపడేలా సూర్యాపేటలో అభివృద్ధి చేస్తాను అని హామీ ఇచ్చారు. ఆత్మీయ సమ్మేళనాలతో తనకు మద్దతు తెలిపిన ప్రతీ ఒక్కరికీ మంత్రి జగదీష్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.



## అవినీతి బిఆర్ఎస్ని గద్దె దింపుదాం - మాజీ ఎమ్మెల్యే వేముల

- జనసంద్రమైన ఉరుమడ్ల కాంగ్రెస్
- హోరెత్తిన కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు

**చిట్యాల విశాలభారతి:** అవినీతి బిఆర్ఎస్ ని గద్దె దింపాల్సిన అవసరం ఉందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వేముల వీరేశం మాట్లాడుతూ మోసపూరిత సంక్షేమ పథకాల పేరుతో తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపాల్సిన అవసరం ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని. ఇదంతా బిఆర్ఎస్ ప్రభుత్వం చేతకాని తనం వల్లనే జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 2లక్షల ఉద్యోగాలు వస్తాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ ఇస్తానన్న నిరుద్యోగ భృతి ఎటుపోయిందని, రాష్ట్రంలో పరిస్థితులు మారాలంటే అహంతో విర్రవీగుతున్న కెసిఆర్ నీ గద్దె దించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనుగడ గురించి ఆలోచించకుండా తెలంగాణ బిడ్డల ఆత్మహత్యలు చూసి తట్టుకోలేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ దే అన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన బిఆర్ ఎస్ నియంత పాలన చేసి తెలంగాణ ప్రజలను ఇబ్బందులకు గురిచేసే మోసపూరిత హామీలు ఇచ్చి నెరవేర్చకుండా మళ్లీ ఓట్లు అడుగుతున్నారని ప్రజలు ఒకసారి ఆలోచించి బిఆర్ ఎస్ కి ఓటుతో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నియోజక వర్గ ఇంఛార్జి దైద రవీందర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పోకల దేవదాసు ,మండల పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ కాటం వెంకటేశం, సీనియర్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు చెరకు సైదులు, నాయకులు బొడ్డు శీను జనార్ధన్ మట్టిపల్లి నాగరాజు కురుపాటి లింగయ్య మర్రి కిరణ్ రావుల విష్ణు వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి

- ప్రతి గడపకు చేరిన టిఆర్ఎస్ సంక్షేమ పథకాల
- రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య

**రామన్నపేట విశాల భారతి:** రామన్నపేట మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో ఎంపీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడం జరిగింది టిఆర్ఎస్ ప్రభుత్వం అందించినటువంటి పథకాలు ప్రతి గడపగడపకు చేరడం జరిగింది కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలు చెబుతూ అసత్య ప్రచారాలు చేస్తూ గద్దెనెక్కాలని దొంగ ఆలోచనలను చేయడం జరుగుతుంది వీరి మాటలను ప్రజలు ఎవ్వరు నమ్మరు ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది చిరుమర్తి లింగయ్య మూడోసారి ఎమ్మెల్యేగా గెలుస్తున్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రిగా మూడోసారి అవుతున్నారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి స్వామి యాదవ్ సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి అప్పం లక్ష్మీనరసింహ మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి అమీర్ ఉపసర్పంచ్ పోడిచేడు కిషన్ టిఆర్ఎస్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పోతరాజు సాయి జడ సంతోష్ నాయకులు అంతటి రమేష్ బదుల రమేష్ ముక్కామల దుర్గయ్య బొక్క పురుషోత్తం రెడ్డి గోగు సత్యనారాయణ బండ శ్రీనివాస్ రెడ్డి గర్దాస్ విక్రమ్ ఎడ్ల నరేందర్ రెడ్డి బడుగు రఘు రాస వెంకటేశ్వర్లు కర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పుల మల్సూర్ వారసత్వాన్ని కొనసాగిస్తా

- సిపిఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు

**మోతె విశాల భారతి:** కోదాడ ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే ఉప్పల మల్సూర్ వారసత్వాన్ని కొనసాగిస్తానని సిపిఎం కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి మట్టిపల్లి సైదులు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని విబలాపురం, బిక్య తండా, రాఘవపురం, మోతే, నాగయ్య గూడెం, మామిళ్లగూడెం గ్రామాలలోఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీలో కమ్యూనిస్టు ఎమ్మెల్యేలు లేకపోవడం మూలంగా ప్రజా సమస్యలు చర్చకు రావడం లేదన్నారు. ప్రశ్నించే గొంతులు అసెంబ్లీలో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కమ్యూనిస్టులు గెలిస్తే అసెంబ్లీలో కార్మికుల,కర్షకుల,బడుగు, బలహీన వర్గాల, దళిత గిరిజన మైనార్టీ ప్రజల సమస్యలపై గలం విప్పుతానని అన్నారు. తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని హామీ ఇచ్చారు. మోతే మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు



కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గుంట గాని ఏసు, కిన్నెర పోతయ్య, బూడిద లింగయ్య, నాగంమల్లయ్య, నాయకురాలు జంపాల స్వరాజ్యం, వెలుగు మధు చేగువేరా, చర్లపల్లి మల్లయ్య, దోసపాటి శీను, అండం వెంకటమ్మ, శివరాత్రి నాగమ్మ, షేక్ జైనాబి తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ ఎస్ ప్రభుత్వం లోనే వ్యవసాయ అభివృద్ధి

- రైతుబంధుతో అన్నదాతకు అండ
- విజన్ లేని పార్టీలతో ప్రజలకు నష్టం

**మిర్యాలగూడ విశాల భారతి:** ఇక్కడి ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో పార్టీని స్థాపించి అనంతరం అధికారం చేపట్టిన సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో వ్యవసాయ రంగం అభివృద్ధి సాధించిందని మిర్యాలగూడ బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర రావు అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం హట్య తండా, కేశ్య తండా, చింతపల్లి, వాల్య తండా, బొట్య నాయక్ తండా, కేశవ నగర్, వెంకటాద్రిపాలెం, దుర్గా నగర్ ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేశాక పల్లెల్లో తాగునీరు, విద్యుత్ సదుపాయం, గిరిజన తండాలను జీపీ లుగా మార్చి అభివృద్ధి చేశామన్నారు. అన్నదాతలకు రైతుబంధు స్కీం ద్వారా పంటలకు పెట్టుబడి సాయం అందించడంతో పాటు దిగుబడి చేసిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్రంలోనే మిర్యాలగూడ ప్రాంతం వరి దిగుబడికి, విక్రయాలకు కేరాఫ్ గా నిలిచిందన్నారు. విజన్ లేని పార్టీల నుంచి బరిలో నిలిచిన అభ్యర్థులను గెలిపిస్తే అన్ని వర్గాల ప్రజలకు భవిష్యత్తు లేకుండా నష్టపోయే ప్రమాదముందన్నారు. తెలంగాణ ప్రజల కోసం కొట్లాడిన పార్టీ ఏదో .. గడచిన పదేళ్లుగా అభివృద్ధి చేసింది గుర్తుకు తెచ్చుకొని... కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ పార్టీని, తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ నూకల సరళ, రాష్ట్ర నాయకులు అలుగు బెల్లి అమరేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, మండల అధ్యక్షులు సైదులు యాదవ్, ఏడు కొండలు, బారెడ్డి అశోక్ రెడ్డి, బాణావత్ లలిత సక్రు, తాళ్లపల్లి రవి తదితరులున్నారు.



## వేముల వీరేశం గెలుపు ఖాయం

**ప్రముఖ పారిశ్రామికవేత్త కూనురి సాయికుమార్ గౌడ్**

**రామన్నపేట విశాల భారతి:** నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వేముల వీరేశం గెలుపు ఖాయమని ప్రముఖ పారిశ్రామికవేత్త కూనురి సాయికుమార్ గౌడ్ అన్నారు. రామన్నపేట మండలంలోని భోగారం గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మధ్యపురి ఐలయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వీరేశం చెయ్యి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని వాటిని ఓటర్లకు కార్యకర్తలతో కలిసి వివరించి కరపత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఇంచార్జ్ బత్తుల కృష్ణ, మాజీ సర్పంచ్ గంపల రామచంద్రారెడ్డి, రాపోలు శివరంజని బలరాం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగు హరిప్రసాద్ ,గోగు కిష్టయ్య, బొడ్డుపల్లి లింగయ్య , వనం నర్సింహా ,వనం కిష్టయ్య, కూనూరు రామచంద్రం, మేడి నర్సింహా ,చిరాగోని నవీన్, కనుక మల్లేష్, గోశిక వెంకటేష్ ,రాపోల్ శ్రీకాంత్, బై కానీ మహేష్, మేడి అంజి ,ఎండి మోహిన్ , జెల శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## భాస్కర్ రావు తోనే మిర్యాలగూడ అభివృద్ధి

**మిర్యాలగూడ విశాలభారతి:** సీఎం కేసీఆర్ తీసుకునే కీలక నిర్ణయాల్లో భాగస్వామి... సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగి ప్రజా సంక్షేమం కోరుకునే బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర రావుతో నే మిర్యాలగూడ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా నేతలు చాంద్ పాషా, చిమట పద్మ మదార్, బత్తుల వీరస్వామి, ఎం. డి హబీబ్, షేక్ ఖలీల్, మౌజం అలీ, షేక్ జాని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర రావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం 31 వ వార్డు బంగారు గడ్డలో, మిర్యాలగూడ మండలం అవంతీపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి పనులను చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ టైంలో కరెంటు, డ్రింకింగ్ వాటర్ ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నుంచి... ప్రతి ఇంటికి తాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరాను ఇచ్చిన ఘనత బీఆర్ ఎస్ పార్టీదే అని గుర్తించాలన్నారు. దశాబ్దాలపాటు పాలన చేసిన కాంగ్రెస్ పార్టీ ఎలాంటి అభివృద్ధి చేయలేదని... కల్లబొల్లి హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసేందుకు రెడీ అయిందన్నారు. సుమారు 12 వందల మంది బలిదానాలను చేసుకుంటే తప్ప రాష్ట్రాన్ని ఇవ్వని కాంగ్రెస్ ఇక్కడి ప్రజల ఓట్లను ఇప్పుడు ఎలా అడుగుతుందో గుర్తించాలన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ సీఎం కేసీఆరే తెలంగాణ ప్రజల అభివృద్ధి చేస్తారన్నారు. బీఆర్ఎస్ పార్టీని, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు కారు గుర్తుకు ఓటేసి బీఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కర రావు ను అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపించాలని కోరారు. సర్పంచ్ వెంకన్న, పద్మయ్య, కుర్ర వెంకన్న, నాగయ్య, చల్లా విజయ్, వెంకన్న ఉన్నారు.



# సమర్థుడైన నాయకుడుకే ఓటేయాలి

**జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్**

**సూర్యాపేట విశాలభారతి :**సమర్థుడైన నాయకుడికి ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందని జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు.ఆదివారం భారత రాజ్యాంగం దినోత్సవం ను పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించి మాట్లాడారు. ఓటు అనేది వజ్రాయుధం అని సమర్థవంతమైన నాయకుడు ఎన్నుకంటే ప్రజల బతుకులు మారాతాయన్నారు. ప్రజలకు న్యాయం జరగాలంటే మనం వేసే ఓటే తలరాత ను మార్చగల దన్నారు. భారత రాజ్యాంగలో పొందుపర్చిన ఆర్టికల్ ప్రకారమే ప్రతి మనిషికి ఓటు హక్కును ప్రసాదించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ సూర్యాపేట పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్, జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కోశాధికారి పాల సైదులు, పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరెడ్డి గోపాల్ రెడ్డి ,పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్, ఆకుల మారయ్య గౌడ్, అయితగాని మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# లీకేజీల బిఆర్ ఎస్ పార్టీని ఓడించాలి - మాజీ ఎమ్మెల్యే వీరేశం

- బిఆర్ఎస్ దొంగ హామీలు నమ్మొద్దు
- ఓట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ కి లేదు
- చిట్యాల ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వేముల



**చిట్యాల విశాలభారతి:** లీకేజీల బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను గూర్చి వివరిస్తూ చేయ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లీకేజీల ప్రభుత్వంగా మారిపోయిందని లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్న కేసీఆర్ తెలంగాణ యావత్ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ అమరుల పోరాటాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని ఇస్తే దొంగ హామీలతో తెలంగాణ ప్రజలను బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరగలేదని కొత్త రేషన్ కార్డులు లేవని, దళితులకు మూడు ఎకరాలు, నిరుద్యోగ భృతి, బీసీ బంధు, దళిత బంధు, ఉద్యమకారు లకు ఉద్యోగం, నోటిఫికేషన్లు ఏవీ లేవని కేవలం కల్వకుంట్ల కుటుంబం అభివృద్ధి కోసమే బిఆర్ఎస్ పార్టీ అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్, పోకల దేవదాసు, గుడిపాటి లక్ష్మీనరసింహ,కాటం వెంకన్న, నర్రా మోహన్ రెడ్డి, దుబ్బాక అమరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, జడల పూలమ్మ చిన మల్లయ్య,రెముడాల లింగస్వామి, సర్పంచులు బుర్రి రవీందర్ రెడ్డి, జనగాం రవీందర్, అద్దెల నర్సిరెడ్డి, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య, నాయకులు ఇబ్రహీం, శేపూరి యాదయ్య, బట్టు ఐలేష్,ఎద్దులపూరి కృష్ణ, ఏర్పుల పరమేష్, మారగోని ఆంజనేయులు, మారగౌని రమేష్ కుక్కల మోహన్,పాల శివ,సల్ల రాజు, కళ్లెం నర్సింహా, జిట్ట బిక్షం, ఎం డి మూబిన్, మహలింగం, తదితరులు పాల్గొన్నారు.



# పతి కోసం సతీమణి ఎన్నికల ప్రచారం

**ఇంటింటి ప్రచారంలో మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి**

సూర్యాపేట విశాలభారతి : ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి ,జగదీష్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ.. ఆయన సతీమణి సునిత జగదీష్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సూర్యాపేట అభివృద్ధికి జగదీష్ రెడ్డి చేస్తున్న ,చేపట్టబోయే కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. సూర్యాపేట ను మరింత అభివృద్ధి చేసేందుకు మరోమారు ఆశీర్వదించాలని కోరారు . సూర్యాపేట అభివృద్ధి విషయానికొస్తే రాష్ట్ర ఏర్పాటుకు ముందు తర్వాత అన్న పద్ధతిలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.

# బిఎస్పీలో చేరికలు

- రోజురోజుకుబలపడుతున్న బహుజనవాదం
- బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ గెలుపు ఖాయం



**సూర్యాపేట విశాలభారతి:** బిఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి వట్టే జానయ్య యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలుపు ఖాయమని రోజురోజుకు బహుజన వాదం బలపడుతుందని బిఎస్పీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్, మామిడి శోభన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఎస్పీ కార్యాలయంలో ఆదివారం పెన్ పహాడ్ గ్రామానికి చెందిన లొడంగి రామస్వామి, లింగాల మాజీ ఉపసర్పంచి రణపంగు సాలయ్యలతో పాటు సుమారు 50 మంది బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కొమ్మరబోయిన నాగరాజు, రణపంగు శ్రవణ్, ఆధ్వర్యంలో బిఎస్పీ జిల్లా నాయకులు ఆవుల అంజయ్య, మామిడి శోభన్ సమక్షంలో బహుజన్ సమాజ్ పార్టీలో చేరారు. సందర్భంగా వారు మాట్లాడుతూ వట్టే జానయ్య యాదవ్ గెలుపును ఎవరు ఆపలేరని బహుజనులో చైతన్యం వచ్చిందని ఆ దిశగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా కృషి చేసి అసెంబ్లీకి పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు కిరణ్, మున్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాల నుండి వచ్చా ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

**తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల శామ్యూల్**




**నూతనకల్ విశాల భారతి:**నూతనకల్ మండలం పరిధిలోని మిరియాల, అలుగునూరు లింగంపల్లి మాచినపల్లి బిక్కుమల్ల దర్శన పల్లి పెద్ద నేమిలా ఎర్ర పహాడ్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామ్యూల్ ప్రచారం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగతుర్తి గడ్డమీద అనేక ఉద్యమాలు చేసి నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజలతో కలిసిపోయి స్థానికుడైన నాకు కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని కావున 30వ తారీకు కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు .బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో అవినీతి మయంలో కూరుకు పోయిందని ఇసుక మాఫియా, లాండ్ మాఫియా,మద్యం మాఫియా ఎక్కువైందని విమర్శించారు.1200 మంది ఆత్మబలిదానాల వలన రాష్ట్రం ఏర్పడిందని కానీ నీళ్లు, నిధులు,నియామకాలు, అమలు చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.ప్రకటించిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని బంగారు తెలంగాణలో ప్రజల బ్రతుకుల్లో మార్పు అభివృద్ధి లేదని కానీ కెసిఆర్ కుటుంబం బాగు పడిందని ప్రజల బతుకుల్లో మార్పు రాలేదని ఆక్షేపించారు. అరవై ఏళ్ల కాంగ్రెస్ పరిపాలన లో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని గుర్తుచేశారు.ఇల్లు కట్టుకోడానికి పేద వారికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని ప్రతి ఇంటికి 200యూనిట్ల కరెంట్ ను ఉచితంగా ఇస్తామని ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయనున్నట్లు తెలిపారు. వృద్ధులకు పెన్షన్ ను నాలుగు వేల రూపాయలు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు కౌలు రైతులకు పెట్టుబడి కింద 15వేల రూపాయలు ఇస్తామని పేర్కొన్నారు. పదేళ్లు తుంగతుర్తి శాసనసభ్యులు గా గా ఉన్న గాదరి కిషోర్ చేసిన అభివృద్ధి శూన్యం మని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12సీట్లలో కాంగ్రెస్ గెలుపొందడం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. తనను ఆశీర్వాదించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సామిల్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగ సుధాకర్ రెడ్డి సర్పంచి కరుణ శ్రీ గిరిధర్ రెడ్డి. రాష్ట్ర నాయకులు జన్నారెడ్డి వివేక్ రెడ్డి, జిల్లా నాయకులు కళ్లెం కృష్ణారెడ్డి, మహేశ్వరం చంద్రకళ ఎంపీటీసీ పన్నాల రమణ మల్లారెడ్డి రాజ్ లింగంపల్లి సర్పంచ్ గోరిగంటి ఉష యువజన నాయకులు పసుల అశోక్ యాదవ్ బహదూర్ రెడ్డి మహేష్ రెడ్డి జటంగి గణేష్ నూతనకల్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొద్దుపల్లి అంజయ్య, ఉపేందర్ ,దరిపెల్లి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# చరిత్ర సృష్టించబోతున్న పాలకుర్తి ప్రజలు

- చరిత్ర సృష్టించబోతున్న పాలకుర్తి ప్రజలు
- మార్పు ఖాయమంటున్న ఓటర్స్
- యశస్విని మామిడాల గెలుపు ఖాయం

**తొర్రూర్విశాల భారతి:**పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెదగాని సోమయ్య కళావతి దంపతులు అన్నారు. ఆదివారం పట్టణ కేంద్రం లోని 11వ వార్డ్ లో వార్డ్ అధ్యక్షుడు జంజిరాల మనోహర్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ లను ప్రచారం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...ఎర్రబెల్లి దయాకర్ రావు 40 సంవత్సరాల రాజకీయ జీవితానికి 26 ఏళ్ల యువతి యశస్విని రెడ్డి చెక్ పెట్టబోతుందని అన్నారు. ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో బీసీలు అన్యాయానికి గురవుతున్నారని, ఈ ఎన్నికల్లో పాలకుర్తి ప్రజలు దయాకర్ రావును ఓడించడం ఖాయం అన్నారు. ప్రజా సేవే లక్ష్యంగా పాలకుర్తి ప్రజల కొరకు ఎన్నో అభివృద్ధి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న హనుమాండ్ల ఝాన్సీ యశశ్విని రెడ్డిని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోవాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహిళా కావడంతో యువతి యువకులు మహిళా ఓట్లు నిరుద్యోగుల ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్కు పడనున్నాయని ధీమా వ్యక్తం చేశారు. పాలకుర్తిలో కాంగ్రెస్ గాలి వీస్తుందని, మంత్రి ఎర్రబెల్లి గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు పాలకుర్తి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లిని పర్వతగిరికి పంపించడం ఖాయమన్నారు అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు. ప్రజాసేవ కోసమే హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి కుటుంబం రాజకీయాల్లోకి వచ్చిందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి. కుమార్, రాంబాబు, రవి, సోమయ్య, అశోక్, చిన్న సోమయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పెన్షనర్స్ భవన్ లో సామూహిక జన్మదిన వేడుకలు

**కోదాడ విశాల భారతి:**సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కెఆర్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు మంత్రిప్రగడ భరత రావులు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని స్థానిక పెన్షనర్స్ భవన్ లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నవంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కొరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయి అని అన్నారు. అనంతరం నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమొంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై లక్ష్మీ నరసయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్ రావు , వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, పందిరి రఘువరప్రసాద్, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

**తొర్రూరువిశాల భారతి:**దేశ రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలని బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు నరుకుటి సంతోష్ అన్నారు. బాలాజీ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని సాయి నగర్ లో రాజ్యాంగ దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ 1949వ సంవత్సరం నవంబరు 26న భారతదేశం రాజ్యాంగాన్ని దత్తత చేసుకుందని, అనంతరం 1950 జనవరి 26 నుంచి భారతలో రాజ్యాంగం అమల్లోకి వచ్చినందుకుగాను ప్రతి సంవత్సరం నవంబరు 26న దేశంలో రాజ్యాంగం దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్, షెడ్యూల్స్‌లోని అంశాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధి, పురోగతి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కుల మత జాతి వర్ణ వివక్ష లేకుండా ప్రతి పౌరుడికి సామాజిక, ఆర్థిక, రాజకీయ సమన్యాయం అందించడమే భారత రాజ్యాంగం లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే పథకాలు, చట్టాలు ఏవైనా భారత రాజ్యాంగానికి లోబడి ఉంటాయని, సామాన్యుడికి ఏ సమస్య వచ్చినా ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. అధికారులు ప్రజలకు సేవ చేసే బాధ్యత రాజ్యాంగం కల్పించిందని ప్రజలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భూతం నరసింహ, నర్కుటి చలపతి, తూర్పాటి సతీష్, సాకేత్, చార్ల ముత్యాలమ్మ, రేవెల్లి నాగమ్మ నరుకుటి పద్మ, సంతోష్,తూర్పాటి రవళితదితరులు పాల్గొన్నారు.



# మల్లంపల్లిలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

**పాలకుర్తి, విశాల భారతి:** మండలంలోని మల్లంపల్లి గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ 6 గ్యారంటీల గురించి ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులు, మహిళలు, నిరుద్యోగులకు పెద్దపీట వేస్తుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు ఓడిపోవడం ఖాయమని అన్నారు. యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు చింతం వెంకన్న, ప్రధాన కార్యదర్శి వంగాల సుధాకర్, ఉప సర్పంచ్ తంగెళ్ళపల్లి యాకయ్య, సీనియర్ నాయకులు అక్కిరెడ్డి శ్రీను, పురుమ సంజీవ, చింతం సురేందర్, తాళ్లపల్లి ఆగయ్య, గంగారపు సాయిలు, యువ నాయకులు తాళ్లపల్లి దేవన్న, తాళ్లపల్లి మధు, తాళ్లపల్లి సంపత్, పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఆ నలుగురు మాత్రమే ఉద్యోగాలు తెచ్చుకుండ్రు

- మామిడాల యశస్విని రెడ్డి
- కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజక వర్గ అభ్యర్థి

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలంలోని పెద్ద తండా, మాధాపురం, తూర్పుతండా,దేవునిగుట్ట తండా,పొట్టిగుట్ట తండా, దుబ్బ తండాలలో దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వించిన 'గడపగడపకు కాంగ్రెస్' ప్రచారంలో భాగంగా పాలకుర్తి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డికి టపాసులు పేల్చి,డప్పుచప్పుల్లతో,మహిళలు కోలాటాలతో, బతుకమ్మలతో ఎదురేగి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారు.పలువురు నాయకులు,కార్యకర్తలు యశస్వీని రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా అత్తమామలు ఎటువంటి రాజకీయ అనుభవం లేకుండానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని. అదే అధికారంలోకి వేస్తే ఇంకా అభివృద్ధి చేస్తామని. మనకు తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని.నన్ను గెలిపిస్తే నాకు వచ్చే ఎమ్మెల్యే జీతం కూడా మీకోసం ఖర్చు పెడతానని.అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలుచేస్తుందని. మేము రాజకీయాల్లోకి వచ్చిందే మీకు సేవ చేసేందుకేనని.నేను మీ బిడ్డను నన్ను ఆశీర్వదించండని.బిఆర్ఎస్ నాయకులు మీకు డబ్బులు ఇచ్చినా తీసుకోండని.కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆ నలుగురు మాత్రమే ఉద్యోగాలు తెచ్చుకున్నారని.మార్పు రావాలి ,కాంగ్రెస్ రావాలని.మనం 20వేల మెజారిటీతో గెలువబోతున్నామని ఇంటెలిజెన్స్ రిపోర్ట్ వచ్చిందని.మన గెలుపును ఆపడం ఎవరి తరం కాదని.నేను అధికారంలోకి రాగానే యువతకు అండగా ఉంటానని.అందుకే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు డాక్టర్.లకావత్ లక్ష్మి నారాయణ నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసారపు ధర్మారెడ్డి,యూత్ అధ్యక్షుడు బోనగిరి యాకస్వామి,ఎస్టీసెల్ అధ్యక్షుడు భూక్యా సజ్జన్,ఎస్సిసెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు,నాయకులు రెడ్డి రాజుల రమేశ్, పారుపెల్లి శ్రీనివాస్,పులిగిల్ల వెంకన్న,ఆయా గ్రామాల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ నాయకులు,యువజన నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధం



**తొర్రూరువిశాల భారతి:**ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధం లాంటిదని, దానిని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అన్నారు.మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో యువ నాయకులు ఆదివారం డివిజన్ కేంద్రంలో ఓటరు చైతన్య కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ఓటు హక్కు వినియోగంపై ముద్రించిన కరపత్రాలు పంపిణీ చేశారు.సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ... మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఓటు హక్కు కీలకమన్నారు. అన్నారు. ఓటుహక్కు రాజ్యాంగం కల్పించిన ఆయుధం అని, దాన్ని దుర్వినియోగం కానీయవద్దన్నారు. 100 శాతం ఓటు వేయడం ద్వారా 5 సంవత్సరాలపాటు మనల్ని పరిపాలించే సమర్థులైన నాయకులను ఎన్నుకోవచ్చునన్నారు. ప్రలోభాలకు గురై ఓటు హక్కును దుర్వినియోగం చేయవద్దన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బాదావత్ రాజు, రాష్ట్ర కార్యదర్శి హరికృష్ణ, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యాదగిరి ప్రధాన కార్యదర్శి దిలీప్, ఉపాధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాస్, హనుమాన్ ప్రసాద్, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మద్దతుగా ప్రచారం

**6 గ్యారంటీలతో జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం**

**భువనగిరి విశాల భారతి:** భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టణంలోని 18 వ వార్డు 7 వార్డులో మెయిన్ రోడ్ నుంచి గల్లీలలో విస్తృతంగా తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి చెయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పథకాల గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ 5వవార్డు మాజీ కౌన్సిలర్ పిట్టల సునీత బాలరాజ్ మహిళా కార్యకర్తలతో విస్తృతంగా ప్రచారం చేస్తూ కార్యకర్తలు గడపగడపకు తిరుగుతూ 6 గ్యారంటీల ప్రచారాన్ని చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రతి ఇంటికి మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ప్రతి నెల 2500 రూపాయలు వస్తాయని 500 రూపాయలకే గ్యాస్ ప్రతి మహిళకు బస్సు చార్జ్ ఫ్రీ తెలంగాణలో ఏ పార్టీ ఈయని విధంగా కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీల పథకాన్ని ప్రవేశపెట్టింది అని కాంగ్రెస్ కార్యకర్తలు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, మహిళా నాయకులు కుతాడి వరలక్ష్మి రాజమ్మ లక్ష్మి, దేవేంద్ర సరోజమ్మ, సావిత్రి భారతమ్మ మంగమ్మ భాగ్యలక్ష్మి హేమలత శకుంతల రాములమ్మ మైసమ్మ, దేవేంద్ర రాజమ్మ చిలకమ్మా, లక్ష్మి మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## యువతకు న్యాయం జరగాలంటే భారత చైతన్య యువజన పార్టీకే ఓటేయ్యాలి

**దేవరుప్పుల విశాల భారతి:** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పాలకుర్తి నియోజకవర్గ భారత చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎలిషాల రాజేష్ పాలకుర్తి నియోజక వర్గం,దేవరుప్పుల మండల కేంద్రంలో గడప గడప ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా యువతకు న్యాయం జరగాలన్నా, కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ,రైతును రాజును చేయాలంటే భారత చైతన్య యువజన పార్టీకి ఓటేయాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమం లో భారత చైతన్య యువజన పార్టీ వరంగల్ ఉమ్మడి జిల్లా నాయకులు బచ్చల స్వామి,ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీని ఆపిందే కాంగ్రెస్

- రేవంత్ మూడు గంటల కరెంటంటాడు.. కర్ణాటక శివకుమార్ ఐదు గంటలంటాడు





**బాల్కొండ, విశాల భారతి:** రుణమాఫీని ఆపింది కాంగ్రెస్ పార్టీయేనని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. మహా అంటే మూడో తారీఖు దాకా ఆపగలరు, అటు తరువాత రుణమాఫీ వర్తింపు తిరిగి ప్రారంభం అవుతుందని అన్నారు. ఆదివారం బాల్కొండ నియోజకవర్గం బాల్కొండ మండలంలోని వన్నెల్ (బీ),తన అత్తగారి ఊరైన బోదెపల్లి, తన కొడుకు అత్తగారి ఊరైన చిట్టాపూర్‌లో ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి, తన వియ్యంకుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త, సంఘ సేవకుడు దయానంద్ రెడ్డితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇరవై నాలుగ్గంటల కరెంటు ఇస్తున్న తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు అర్రాస్ పాటలాగా కరెంటు గంటలను తగ్గిస్తూ మాట్లాడుతున్నారన్నారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తెలంగాణకు వచ్చి ఐదు గంటల కరెంటు అని మాట్లాడుతుంటే తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్‌తో పోటీ పడ్డట్టు మూడు గంటల కరెంటే అంటున్నాడని గుర్తు చేశారు. మొత్తానికి ఇరవై నాలుగ్గంటల కరెంటును పోటీ పడి మరీ ఎగ్గొట్టే ఆలోచనలు కాంగ్రెస్ కర్ణాటక అధిష్టానం,తెలంగాణ అధిష్టానం కుట్రలు పన్నుతున్నాయన్నారు. ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల లక్ష్మీ ఇంకో నాలుగైదు రోజులే ఉంటుందని, ఎల్లకాలం లక్ష్మీ ఎవరో గుర్తించి ఓటు వేయాలని అన్నారు. మధుశేఖర్ మాట్లాడుతూ నిజాయితీగా ఉండే వేముల ప్రశాంత్‌రెడ్డిపై విపక్ష నాయకులు బురద జల్లుతున్నారని విమర్శించారు. వర్గీకరణ అంశంపై విడదీసే రాజకీయాలను చేసే పార్టీలను నమ్మవద్దని, అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్,అజాద్ సైతం కేసీఆర్‌ను కొనియాడారని గుర్తు చేశారు.



## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

**దేవరుప్పుల విశాల భారతి:** మంత్రి,పాలకుర్తి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం దేవరుప్పుల మండలం, కోలుకొండ గ్రామంలో మండల ఎంపిపి బస్వ సావిత్రి,బిఆర్ఎస్ నాయకులు,మహిళా నాయకురాళ్ళు,కార్యకర్తలతో కలిసి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి,ఎర్రబెల్లి దయాకర్ రావు ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాలకుర్తి నియోజక వర్గ అభివృద్ధి ప్రధాత ఎర్రబెల్లి దయన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కొరారు.



## కీతవారిగూడెనికి మరో పేరు గులాబీగూడెం

**హుజూర్ నగర్ నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి**

**గరిడేపల్లి విశాల భారతి:** కీతవారిగూడెనికి మరో పేరు గులాబీగూడెమని హుజూర్ నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని రాయిని గూడెం,కీతవారిగుడెం తాళ్ళమల్కాపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డిని గెలిపిస్తే వెళ్లి ఢిల్లీ లో కుర్చుకుంటాడని, నేను నియోజక వర్గ లో 24గంటలు అందుబాటులో ఉండే వ్యక్తినని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పెళ్లి అయిన ఆడబిడ్డ కి కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా పైసలు ఇస్తున్న ఘనత సీఎం కెసిఆర్ దే అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం 3గంటల కరెంట్ చాలు అంటుందని, 24గంటల కరెంట్ ఇచ్చే ప్రభుత్వం కావాలో 3గంటల కరెంట్ చాలు అనే కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ప్రజలను ఆలోచించుకోవాలన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎన్నికల సమయంలో కూడా ప్రచారం నిర్వహించట్లేదని రాత్రి ఊరూరా తిరిగి ఇతర పార్టీ ల నాయకులను కొనడమే తన పనిగా పెట్టుకున్నాడని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీకి మళ్ళీ అధికారాన్ని అప్పగిస్తే సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా 18సంవత్సరాలు నిండి రేషన్ కార్డు కలిగిన ప్రతి మహిళకు నెలకు 3000 ఇస్తామని, అంతేకాకుండా దివ్యాగులకు నెలకు 6000 పెన్షన్, అసరా పథకం లబ్దిదారులకు నెలకు 5000 పెన్షన్ ఇస్తామని అన్నారు. నాగార్జున సాగర్ డ్యాం లో నీరు లేనప్పటికీ ఒక రైతు బిడ్డ గా రైతుల బాధలను అర్థం చేసుకొని పొట్ట దశకు వచ్చిన పొలాల కొరకు ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి మరీ సాగునీరు ఇప్పించానని, తనకి ఎమ్మెల్యే గా మరోసారి అవకాశం కల్పిస్తే గోదావరి జలాలను నియోజక వర్గంలోని పంట పొలాలకు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మలి దశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంత చారీ తల్లి శంకరమ్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పిడమర్తి అంజి , కీతవారి గూడెం , తాళ్ళమల్కాపురం సర్పంచు లు కీత జ్యోతి రామారావు, జ్యోతి గురవయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ సంకబుడ్డి నర్సయ్య, దాసరి శ్రీను, అన్ని గ్రామాల బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## అవినీతి పాలనకు చరమగీతం పాడాల్సిందే

- మాజీ ఎమ్మెల్యే వీరేశం
- అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ
- నార్కట్పల్లి మండలం ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే

**నార్కట్ పల్లి ,విశాలభారతి:** అవినీతి పాలన చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు చరమగీతం పాడాల్సిందేనని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.నార్కెట్‌పల్లి మండలంలో జువ్విగుడెం, తొండల్వాయి చిప్పలపల్లి గ్రామలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ఈ ఎన్నికలు కెసిఆర్ అవినీతి అంతానికి జరుగుతున్న ఎన్నికలనీ అన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన నన్ను స్థానిక నాయకులను, తిట్టడమే బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పనిగా పెట్టుకున్నాడని గడిచిన ఐదు సంవత్సరాలలో ఆయన చేసింది ఏమీ లేదని చెప్పుకోవడానికి చేయబోయేది కూడా ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ర్రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తదని తెలిసి బిఆర్ఎస్ ప్రభుత్వం రోజుకో మాయ మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేస్తున్నారన్నారు. అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా బిఆర్ఎస్ పార్టీ మారిందన్నారు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీసుకునే అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా గాంధీ ప్రకటించిన 06 గ్యారంటీ హామీలను ప్రతి లబ్ధిదారులకు అందిస్తామని నవంబర్ 30 నాడు జరిగే ఎన్నికల్లో చేయి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, మాజీ జెడ్పిటిసిలు అలుగుబెల్లి రవీందర్ రెడ్డి,దూదిమెట్ల సత్తయ్య యాదవ్, తోండల్వాయి సర్పంచ్ బింగి కొండయ్య,బింగి మహేష్, జువ్విగుడెం గ్రామశాఖ అధ్యక్షులు శ్యామల సూరయ్య,ఉపాధ్యక్షులు రాజపాక రవీందర్, కోశాధికారి గుంటకండ్ల అశోక్ రెడ్డి, నాయకులు సర్కంటి జాన్ రెడ్డి, కంచర్ల కుశాల్ రెడ్డి, చింత శరత్,గొలేపు నాగేశ్వర్, అలుగుబెల్లి నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జగదీశ్, ప్రవీణ్, ముద్దం నరసింహ మణికుమార్ ఎండి సాదిక్ వివిధ హోదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు.



## బాధిత కుటుంబాన్ని ఆర్థిక సహాయ

**దేవరుప్పుల విశాల భారతి:** దేవరుప్పుల మండలం, మన్ పహాడ్ గ్రామానికి చెందిన జోగు సోమయ్య (87) (మాజీ వాటర్ మెన్) అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారు జామున మరణించగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుడు ఏల సోమ సుందర్. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వర్రె మధు,ఎంపీటీసీ మహ్మద్ జాకీర్ హుస్సేన్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జోగు వీరాస్వామి, మాజీ సర్పంచ్ దావుల వెంకన్న, పార్టీ ఉపాధ్యక్షుడు దామేర యాదగిరి, నాయకులు జోగు వెంకి ఎల్లయ్య, వర్రె ఎర్రయ్య, బస్వ సోమనర్సయ్య, చింతకింది శ్రీహరి, చింతకింది సోమయ్య, యండి షబ్బీర్, పార్టీ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అంధకారమే

- నరసింహుల గూడెం సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి ఉయ్యాల కొండయ్య బిఆర్ఎస్ పార్టీలో చేరిక
- టిఆర్ఎస్ పార్టీలో పలువురు చేరిక
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్

**మునగాల, విశాల భారతి:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మళ్లీ అంధకారం తప్పదని ఎమ్మెల్యే బొల్లం మల్ల యాదవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మండల కేంద్రానికి చెందిన 30 కుటుంబలను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మండల పరిధిలోని నరసింహుల గూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి ఉయ్యాల కొండయ్యతో పాటు మరి కొంత మందికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారం అవుతుందని వారన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి చూసి మరోసారి అధికారంలోకి తీసుకొచ్చే విధంగా పనిచేయాలని వారు సూచించారు. గత 50 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని అన్నారు. కోదాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడపడం కోసం మరోసారి కార్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్ మహాసేయులను కోరారు. మునగాల గ్రామ శాఖ అధ్యక్షుడు ఉడుం కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, సర్పంచ్ చింతకల ఉపేందర్, పిఎసిఎస్ చైర్మన్ కందిమండ సత్యనారాయణ, గ్రంధాల చైర్మన్ నల్లపాటి నాగేశ్వరరావు, నాగుల శంకర్, మీరా తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ వచ్చినా నియంత పాలనపోలేదు

- కళ్లి బొల్లి మాటలతో మోసపోవద్దు
- నా పోరాటంలో న్యాయం ఉంటే నాకు మద్దతు తెలపండి
- కడుపున పుట్టిన బిడ్డగా మీ రుణం తీర్చుకుంటా

**సూర్యాపేట విశాలభారతి:** ఆంధ్ర పాలకుల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసి తెలంగాణ సాధించుకుంటే సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు ఇప్పటికీ కూడా నియంత పాలన పోలేదని బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం సూర్యాపేట పట్టణంలోని 37,39,42 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికలకు వస్తున్న అగ్రకుల నాయకులను నమ్మి మోసపోవద్దని, నమ్మితే గోస పడతామని బీఎస్పీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు.మంత్రి జగదీష్ రెడ్డి అబద్ధాలు చెప్పి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న నియంత పాలనతోపాటు తనకు లాభం జరిగే పనులు మాత్రమే చేశాడు తప్ప పేద ప్రజల కోసం ఏమి చేయలేదని అన్నారు.అక్రమ సంపాదనతో వేలకోట్ల రూపాయలు సంపాదించి అగ్రకుల నాయకులకు అండగా ఉంటూ బహుజనుల పై ఉక్కు పాదం మోపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బహుజనుల హక్కుల కోసం చేస్తున్న పోరాటంలో న్యాయం ఉంటే బహుజనుల అంతా నాకు మద్దతు పలికి ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నేపర్తి రాజేష్, బిఎస్పీ జిల్లా నాయకులు మీర్ అక్బర్, కుంభం నాగరాజు, పగిళ్ల శరత్, పాలకూరి కృష్ణ, గండు నర్సి, సట్టు నాగయ్య అంతటి వంశీ, ఎలుగూరి నాగయ్య, కోళ్ల రేణుక, నాగమణి, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## యశస్విని గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం

**దేవరుప్పుల విశాల భారతి:** పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి మామిడాల యశస్విని రెడ్డి గెలుపు కోసం దేవరుప్పుల మండలకేంద్రంలోని దాదాసాహెబ్ కాలనీలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణ మూర్తిగౌడ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య అధ్వర్యంలో 'గడప గడపకు కాంగ్రెస్' ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు విస్తృత ప్రచారం చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలుచేస్తుందని ఇంటింటికీ వెళ్లి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు,యాదవ సంఘం నాయకుడు తోటకూరి పాండు కృష్ణ,ఈదునూరి రాజు,ఆకుల సోమ నరసయ్య,ఈదునూరి వెంకటరెడ్డి,గ్రామ యూత్ అధ్యక్షుడు తోటకూరి సందీప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయం అంటే వ్యాపారం కాదు

**మంచిర్యాల ఎమ్మెల్యే అభ్యర్థి నడిపెల్లి దివాకర్ రావు**



**మంచిర్యాల, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా కేంద్రం మంచిర్యాల అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థి నడిపల్లి దివాకర్ రావు ఆయన నివాసంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి ప్రేమ్ సాగర్ రావు మతిలేని మాటలు మాట్లాడుతున్నాడని, ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేస్తున్నాడని వాపోయారు. తాను గడిచిన తన రాజకీయ అనుభవంలో ఎప్పుడు కూడా అవినీతి చేయలేదని, ఎవరిని మోసం చేయలేదని, అభివృద్ధి మాత్రమే చేశానని తెలియజేశారు. గతంలో కిరణ్ కుమార్ సీఎంగా ఉన్నప్పుడు ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా మంచిర్యాల జిల్లాకు చేసింది ఏమీ లేదని ఇట్టి విషయం ప్రేమ్సాగర్ రావు మర్చిపోవద్దు అని తెలిపారు. అంతేకాకుండా ప్రేమ్ సాగర రావు ఎన్నో కేసులు ఉన్న వ్యక్తిగా చరిత్ర ఉంది. రాజకీయం అంటే వ్యాపారం కాదు.. రాజకీయం అంటే ప్రజల భవిష్యత్తు. కావున ప్రజలు అత్యధిక మెజారిటీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా నాయకులు,పట్టణ నాయకులు, మహిళ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఖేడ్ పట్టణంలోని ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మున్సిపల్ లోని ఇందిరా నగర్ కాలనీ, రహమాన్ కాలనీ, మార్వాడి గల్లి, దత్తాత్రేయ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం చేసారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరెడ్డిని గెలిపించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, కళ్యాణి అశోక్, మోహన్ గౌడ్, నర్వరాజు, శ్రీనివాస్ గౌడ్, మైనొద్దిన్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన పైడి రాకేష్ రెడ్డి



**ఆర్మూర్, విశాల భారతి:** మక్లూర్ మండలంలోని మానిక్ బాండార్ తండా, దుర్గనగర్ తండా, సింగంపల్లి తండా గ్రామాలలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాకేష్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనులు అంటే అడవి తల్లి బిడ్డలు అని కష్టపడి లంబాడీలు చదువుకున్న ఉద్యోగాలు లేక గోస పడుతున్నారని కెసిఆర్ 12శాతం రిజ్వేషన్లను మాటలు చెప్పిరని అన్నారు. లంబాడీల ఓట్లను ఎన్నికలకు తప్ప మళ్ళీ కన్నెత్తి చూడడు అని.. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రతి తండాలో సేవలాల్ మధిరం కట్టే బాధ్యత తనది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సురేష్ నాయక్,ఎంపీటీసీ ఓడన్నా, గాంగొని సంతోష్,మాజీ జెడ్పీటీసీ లత పీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



## గడపగడపకు ప్రచారం

### నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలోని మాయాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే అభ్యర్థి పొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డిని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ఓటర్లకు వివరించారు. ఈవీఎం ప్యాడ్ లోని నాలుగవ నెంబరు గుర్తు వినయ్ కుమార్ రెడ్డి దాని చేతి గుర్తుకు ఓటు వేయాలని చూపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ దూడ వెంకటేష్, ఈసపల్లి ముతెన్న, బ్యాగారి సంజీవ్,అల్లపు గంగాధర్,తదితరులు పాల్గొన్నారు.

# ఋణమాఫీని ఆపిందే కాంగ్రెస్

# కార్మిక వర్గమంతా ఐక్యమై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

**ఐఎన్టీయూసీ జాతీయ కార్యదర్శి బి.జనక్ ప్రసాద్**

**మందమర్రి టౌన్, విశాల భారతి:** రానున్న సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కార్మిక వర్గం అంతా ఏకమై కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్ పిలుపునిచ్చారు. ఐఎన్టియుసి మంచిర్యాల జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా మొదటిసారిగా జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ అధ్యక్షతన మంచిర్యాలలోని బైపాస్ రోడ్డులో గల హరిత ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశానికి జనక్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం పనిగంటలు కనీస వేతనాలు సెలవులు, పనికి తగ్గ వేతనం సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గెస్ట్ లెక్చరర్ల సమస్యల పై చర్యలు తదితర అంశాలపై న్యాయం జరిగేలా ఐఎన్టియుసి పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వానికి విన్నవించి అమలు అయ్యేలా చేస్తామని అన్నారు. ఈ మధ్యనే సింగరేణి కార్మికులను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారని, దీని బట్టే కాంగ్రెస్ పార్టీ కార్మిక లోకానికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నదో అర్థం చేసుకోవచ్చని అన్నారు. మోడీతో చేతులు కలిపిన కేసీఆర్ ప్రైవేట్ రంగంలోని కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతూ మరో పక్క ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వివిధ సంఘాలు పార్టీలలో పనిచేసిన దాదాపు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ జనక్ ప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర నాయకులు జే శంకర్రావు, కలవేన శ్యాం, దేవి భూమయ్య, భీమ్రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి బీమ్ రవి, నాయకులు పోలంపల్లి చంద్రమోహన్, చీటీ చంద్రమోహన్, సంతోష్, చంద్రగిరి ఎల్లయ్య, వేణు, ఆటో యూనియన్, ప్రైవేట్ పాఠశాలల బస్ డ్రైవర్ల సంఘం, గన్ని బ్యాగ్స్ వర్కర్స్ సంఘం, ప్రైవేట్ ట్రక్ డ్రైవర్లు క్లీనర్ల సంఘం, ప్రైవేట్ లెక్చరర్ల సంఘం, గెస్ట్ లెక్చరర్ల సంఘం, మెడికల్ రిప్రజెంటేటివ్ అసోసియేషన్, ల్యాబ్ టెక్నీషియన్ల సంఘం, గ్యాస్ వెల్డింగ్ వర్కర్ల సంఘం, క్లాత్ షోరూమ్స్ వర్కర్స్ సంఘం, హమాలీలు కూరగాయ వ్యాపారుల సంఘం, లారీ డ్రైవర్ల సంఘం తదితర సంఘాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.






## ప్రచారంలో దూసుకుపోతున్న బిఆర్ఎస్

**బెల్లంపల్లి, విశాల భారతి :** మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన బెల్లంపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుర్గం చిన్నయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షల కోట్లు డబ్బు ఉన్న వ్యక్తి ఒకవైపు ప్రజల మధ్య ప్రజలలో ఒకరిగా ఆదరణ ఉన్న వ్యక్తి మరోవైపు.. ఎటువంటి వ్యక్తికి ఓటు వేయాలో మీరే నిర్ణయించుకొని ఓటు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ వెంకటేష్ నేత, మండలంలోని ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## బెల్లంపల్లి సెగ్మెంట్ లో హోరా హోరి పోరు

**గెలుపు దిశగా బిఆర్ఎస్ అభ్యర్థి చిన్నయ్య**



**బెల్లంపల్లి, విశాల భారతి :** బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాజీమంత్రి గడ్డం వినోద్ గెలుపు సునాయాసం అని అందరు అనుకున్నా చివరికి పాతకథ పునరావృతం కానున్నదని సంకేతాలు వ్యక్తం అవుతున్నాయి. గడ్డం వినోద్ స్థానికత, బెల్లంపల్లి ప్రజలకు అందుబాటులో ఉండకపోవడం, 2018ఎన్నికల తర్వాత బెల్లంపల్లి వైపు చూడకుండా ఎన్నికలు వచిన్నపుడు చుట్టం చూపులా వచ్చి వెళ్తారని నియోజకవర్గ ప్రజలు అనుకుంటున్నారు. ప్రచారం మొదటి నుండి బెల్లంపల్లిలో ఇల్లు కిరాయికి తీసుకున్న మంచిర్యాల నుండి రాకపోకలు కొనసాగిస్తున్నరు. అయితే దీనిని బెల్లంపల్లి ప్రజలు గమనిస్తున్నారు. సరిగ్గా పోయిన సర్వాత్రిక ఎన్నికలో బిఎస్పీ నుండి పోటీ చేసిన వినోద్ గెలుస్తున్నాము అనే ఊహల్లో ఉండి ఓటమి చావి చూడక తప్పలేదు. ఈ ఎన్నికల్లో కూడా గడ్డం వినోద్ గెలుపు కోసం చాలా కష్టపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.
చపకిందా నీరుల ప్రచారంలో దూసుకుపోతున్న చిన్నయ్య:బెల్లంపల్లి నియోజకవర్గంలో రెండు పర్యాయలు ఏమ్మెల్యేగా చేసిన చిన్నయ్యను ప్రజలు నమ్మడానికి కొన్ని ముఖ్య కారణాలు స్థానికంగా ఉండడం ప్రతి సమస్యకు స్పందించడం ప్రతి కుటుంబంలో కలిసి మెలిసి తిరగడం ఎవరిని కాదనకుండా ప్రతి కార్యక్రమంలో హాజరు కావడం. 30వ తేదీన ఇంకో మూడు తారీకు నాడు బిఆర్ఎస్ గెలిచి కెసిఆర్ కు బహుమతి ఇవ్వబోతుందని.. బెల్లంపల్లి నియోజకవర్గం ప్రజలు అంటున్నారు.



## కాంగ్రెస్ పార్టీలోకి టిఆర్ఎస్వి మాజీ టౌన్ ప్రెసిడెంట్ శేఖర్

**మందమర్రి టౌన్, విశాల భారతి:** మందమర్రి పట్టణానికి చెందిన మాజీ తెలంగాణ రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం పట్టణ అధ్యక్షుడు, ప్రస్తుత మండల అధ్యక్షుడు మూడారపు శేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన తన అనుచరులతో ఆదివారం మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ఆధ్వర్యంలో, చెన్నూరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా నల్లాల ఓదెలు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం మూడారపు శేఖర్ మాట్లాడుతూ యువతకి ఉద్యోగాలు కల్పించటంలో విఫలమైన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీనీ సంపూర్ణ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిధులు నీళ్లు నియామకాలు కోసం ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. ఆయనతోపాటు దాదాపు 100 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ చేతుల మీదుగా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.



## శాలివాహన సంఘం మండల అధ్యక్షుడిగా నవీన్ కుమార్ ఎన్నిక

**-ఉపాధ్యక్షులుగా విజ్జగిరి అజయ్, నారాయణపురం శ్రీకాంత్**

**చిగురుమామిడి, విశాల భారతి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి శాలివాహన సంఘం (కుమ్మర) మండల అధ్యక్షులుగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన నారాయణపురం నవీన్ కుమార్ ను, గౌరవ అధ్యక్షులుగా దరిపెల్లి స్వామి, ఉపాధ్యక్షులుగా బొమ్మనపల్లి గ్రామానికి చెందిన న్యాయవాది విజ్జగిరి అజయ్, నారాయణపురం శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి వెంకటేష్, సహ కార్యదర్శిగా వరికోలు మల్లేష్, నల్లవెల్లి సమ్మయ్య, కోశాధికారి దరిపెల్లి శ్రీనివాస్, సహాయ కోశాధికారిగా నారాయణపురం రమేష్,సోషల్ మీడియా కన్వీనర్ గా దరిపెల్లి సాంబరాజు కార్యవర్గ సభ్యులుగా నాంపల్లి తిరుపతి, నారాయణపురం స్వామి, నారాయణపురం సంపత్ ,దరిపెల్లి బాలయ్య నాంపల్లి చిరంజీవి, నాంపల్లి సురేష్ ,విజ్జగిరి శ్రీనివాస్ నాంపల్లి సదానందంలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ శాలివాహన సంఘాన్ని ఆదర్శ సంఘంగా తీర్చిదిద్దుతానని, అందరికీ అందుబాటులో ఉంటూ హక్కుల సాధనకు ఐక్యతగా ఉద్యమిద్దమని పిలుపునిచ్చారు. అనంతరం ఉద్యోగాలు సాధించిన యువకులను ఘనంగా శాలువాలు కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మండల శాలివాహన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



## ఖేడ్ పట్టణంలోని ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ మున్సిపల్ లోని ఇందిరా నగర్ కాలనీ, రహమాన్ కాలనీ, మార్వాడి గల్లి, దత్తాత్రేయ కాలనీలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం చేసారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవరెడ్డిని గెలిపించాలంటూ కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ గౌడ్, కళ్యాణి అశోక్, మోహన్ గౌడ్, నర్వరాజు, శ్రీనివాస్ గౌడ్, మైనొద్దిన్ పాల్గొన్నారు.



## చిన్ననాటి స్నేహితుడి గెలుపు కోసం మిత్రుల ఆరాటం

**మందమర్రి టౌన్, విశాల భారతి:** ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన చిన్ననాటి స్నేహితుడైన దాసారపు శ్రీనివాస్ గెలుపు కోసం మిత్రులు అందరూ ఏకమై వాహన ర్యాలీ నిర్వహించి ప్రచారం చేపట్టారు. ఆదివారం చెన్నూరు నియోజకవర్గం బిఎస్పి అభ్యర్థి మందమర్రి స్థానిక జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో తనతో చదువుకున్న 1990 91వ బ్యాచ్ విద్యార్థులతో కలిసి మందమర్రి పాత బస్టాండ్ నుండి మొదలై ఊరు మందమర్రి, ఎర్రగుంటపల్లి, యాపల్ మందమర్రి మార్కెట్ మీదుగా పాలచెట్టు, మంజునాథ గార్డెన్ వరకు వాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ పార్టీ అభ్యర్థి దాసరపు శ్రీనివాస్ మాట్లాడుతూ స్థానికేతరులైనటువంటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాల్క సుమన్ స్థానికేతరులు వారిని గెలిపిస్తే ఇక్కడ కేవలం పీఏల పాలన మాత్రమే ఉంటుందని, నేను ఇక్కడి బిడ్డగా ఇక్కడి ప్రజలకు సేవ చేసుకుంటానని అన్నారు. తనను గెలిపించినట్లయితే ఈ ప్రాంతంలో ముందుగా ఉపాధి లేనివారికి మన దగ్గర ఉన్నటువంటి లెదర్ ఫ్యాక్టరీని ప్రారంభించి స్థానికులకు ఉద్యోగ అవకాశ కల్పిస్తానని అన్నారు. అదేవిధంగా తాను తన భార్య ఒక డాక్టర్ వృత్తిలో ఉంటూ ప్రజలకు ఎన్నో సేవలు చేశామని, ఇక ముందు కూడా ఎన్నో సేవలు చేస్తామని, చెన్నూరు ప్రజలు ఆలోచించి స్థానికుడికే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.



## ఘణంగా లింబాద్రి రథోత్సవం

**వేల సంఖ్యలో హాజరైన భక్తులు**

**బాల్కొండ, విశాల భారతి:** లింబాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి రోథోత్సవాన్ని చూసి భక్త జనం పులకించింది. స్వామి వారి దర్శనభాగ్యం కోసం ప్రజలు తరలివచ్చారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గోవిందా గోవిందా అంటు లింబాద్రి గుట్ట మార్మోగింది. కార్తీకమాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిజామాబాద్ జిల్లాలోని ప్రముఖ దేవాలయమైన భీమ్‌గల్ మండలంలోని లింబాద్రి గుట్టపై ఆదివారం స్వామివారి రథోత్సవం కన్నుల పండువుగా సాగింది. రథం ముందర హోమం, బలిహరణం కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం రథానికి ఇరువైపుల కట్టిన తాళ్లను భక్తులు గోవింద గోవింద అంటు నామస్మరణ చేస్తూ ముందుకు లాగడంతో రథ బ్రమణ కార్యక్రమం మొదలైంది.



**వేముల ప్రశాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు:** లింబాద్రి గుట్టపై కొనసాగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రథంను లాగారు.



## కాంగ్రెస్ ప్రచారంలో పాల్గొన్న నగేష్ శెట్కర్

**నారాయణఖేడ్, విశాల భారతి:** నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలంలోని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ పునర్ వైభవాన్ని తీసుకురావాలిని.. కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చే ఆరు గ్యారెంటీలను వివరించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ ఇవ్వాలని.. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సంజీవ రెడ్డిని గెలిపించాలని నగేష్ కుమార్ షట్కర్, శేఖర్ రెడ్డి ప్రచారంలో పాల్గొని వివరించారు.



## కర్ణాటక పథకాలపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్**

**బాల్కొండ, విశాల భారతి:**
కర్ణాటక పథకాలపై బీఆర్ఎస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని బాల్కొండ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. వేల్పూర్ మండలం అమినాపుర్, బాల్కొండ మండలం నెహ్రూ నగర్,కమ్మర్ పల్లి మండలం ఆర్ ఆర్ నగర్ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో బిఆర్ఎస్ పార్టీ మంత్రి ప్రశాంత్ రెడ్డి బాల్కొండ ప్రజలను నిలువు దోపిడీ చేశారని ఒకే కాంటాక్టర్ ను పెట్టుకొని కోట్ల రూపాయల దోపిడీ చేశారని అన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ 5సంవత్సరాల క్రితం నియోజకవర్గానికి వచ్చి మన పసుపును మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేశారని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కి ఒక అవకాశం ఇవ్వాలని తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బిజెపి పార్టీకి మాదిగ హక్కుల దండోరా మద్దతు

**బెల్లంపల్లి, విశాల భారతి :** ఈ నెల 30న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆదేశాలు సారము బెల్లంపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అమరావతిలో శ్రీదేవికి మద్దతు తెలిపారు. పట్టణ అధ్యక్షులు ఎనగందుల శివాజీ, పట్టణ కార్యదర్శి సంగే సారయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో బెల్లంపల్లి నియోజకవర్గం ఏమి అభివృద్ధి చెందలేదని పది సంవత్సరాలు పాలించిన బిఆర్ఎస్ పాలలో కూడా అభివృద్ధి జరగలేదని గతంలో ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఒక రూపాయి కూడా సంపాదించుకొని మా మాదిగ దండోరా ఆడపిల్ల అమరాజుల శ్రీదేవి కి మద్దతు తెలుపుతూ గెలిపించుటకు గెలుపు దిశగా బిజెపి అభ్యర్థి శ్రీదేవిని తీసుకెళ్తామని బెల్లంపల్లి నియోజకవర్గం లోని 34 వార్డులలో ప్రతి గడపగడపకు తిరుగుతూ శ్రీ దేవి గెలుపు కోసం రాత్రి భవాళ్ళు కృషి చేస్తామని మాదిగ హక్కుల దండోరా నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రతిజ్ఞ చేశారు.



## ఇంటింటికి ప్రచారంలో బిఆర్ఎస్ పార్టీ

**ఆర్మూర్, విశాల భారతి:** బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డిని గెలిపించాలని నందిపేట మండలం లోని మాయాపూర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి జీవన్ రెడ్డిని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# రౌడీ ఇండియన్ స్ట్రీట్ కల్చర్ క్లాత్ బ్రాండ్ ను రీలాంఛ్

స్టార్ హీరోగా సక్సెస్ ఫుల్ మూవీస్ చేస్తూ పాన్ ఇండియా వైడ్ ప్రేక్షకుల అభిమానం పొందుతున్నారు విజయ్ దేవరకొండ. ఆయన స్టార్ గా కొనసాగుతూనే ఫ్యాషన్ పట్ల తనకున్న ఇష్టాన్ని తన సొంత రౌడీ క్లాత్ బ్రాండింగ్ ద్వారా చూపిస్తున్నారు. రౌడీ క్లాత్ బ్రాండింగ్ ఇప్పటికే యూత్ లో బాగా క్రేజ్ తెచ్చుకుంది. తన ఫ్యాన్స్ ను రౌడీస్ అంటూ విజయ్ ప్రేమగా పలకరిస్తుంటారు. తన క్లాతింగ్ బ్రాండ్ కు ఉన్న క్రేజ్ దృష్టిలో పెట్టుకున్న రౌడీ ఇండియన్ స్ట్రీట్ కల్చర్ పేరుతో రీ లాంఛ్ చేస్తున్నారు విజయ్ దేవరకొండ. డిసెంబర్ లో రౌడీ ఇండియన్ స్ట్రీట్ కల్చర్ రీలాంఛ్ కాబోతోంది. ఫ్యాషన్ రంగంలో ఇండియన్ ఆధిపత్యాన్ని రౌడీ క్లాత్ బ్రాండింగ్ ముందుకు తీసుకెళ్తుందని గర్వంగా ప్రకటించారు విజయ్ దేవరకొండ. ఈ క్లాతింగ్ బ్రాండ్ రేట్స్, వివరాలు ప్రస్తుతానికి ప్రకటించలేదు. ఎర్లీ యాక్సెస్ చేసుకోవాలనుకునే వారికి రిజిస్ట్రేషన్ కోసం లింక్ ఇచ్చారు.

# డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ లో మట్కా

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ త్వరలో తిరిగి యాక్షన్ లోకి దిగుతున్నారు. పలాస ఫేమ్ దర్శకుడు కరుణ కుమార్‌తో కలిసి తన తొలి పాన్ ఇండియన్ చిత్రం 'మట్కా' రెగ్యులర్ షూట్‌ను ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం), డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల భారీ ఎత్తున నిర్మించనున్న ఈ చిత్రం డిసెంబర్ నుండి సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రీప్రొడక్షన్ ఫార్మాలిటీస్‌తో టీమ్ బిజీగా ఉంది. 19581982 మధ్య జరిగే కథ కావడంతో 50, 80ల మధ్య వాతావరణాన్ని రిక్రియేట్ చేయడానికి భారీ సెట్‌లు రూపొందించారు. యావత్ దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటన ఆధారంగా తెరకెక్కనున్న ఈ కథ వైజాగ్ నేపథ్యంలో సాగుతుంది. హైదరాబాద్‌లో ఓల్డ్ వైజాగ్ సిటీని తలపించే భారీ సెట్‌ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలను వుంటాయి. నలుగురు ఫైట్ మాస్టర్‌లు యాక్షన్ ని పర్యవేక్షిస్తారు. 24 ఏళ్ల స్పాన్ కలిగిన కథలో వరుణ్ తేజ్ నాలుగు విభిన్నమైన గెటప్‌లలో కనిపించనున్నారు. వరుణ్ తేజ్ కు హయ్యస్ట్ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌గా ఉండే ఈ సినిమా కోసం వరుణ్ పూర్తి మేక్‌ఓవర్ అవుతున్నారు.



# రెడ్ హాట్ అందంతో రకుల్

కెరటం సినిమా తో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. మొదటి సినిమా తో పెద్దగా గుర్తింపు దక్కించుకోలేక పోయింది. కానీ ఆ తర్వాత దక్కిన ఆఫర్లు మరియు హిట్స్ కారణంగా తక్కువ సమయంలోనే స్టార్ హీరోలకు మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా మారింది అనడంలో సందేహం లేదు. టాలీవుడ్ యంగ్ స్టార్ హీరోల అందరితో కూడా సినిమాలు చేసిన ఘనత ఈ అమ్మడికి దక్కింది. తక్కువ సమయంలో ఎక్కువ మంది స్టార్ హీరోలతో సినిమాలు చేసిన ఈ అమ్మడు అంతే తక్కువ సమయంలో సినిమా ఇండస్ట్రీ నుంచి కనిపించకుండా పోయింది. తెలుగు సినిమాల్లో కనిపించకున్నా కూడా సోషల్ మీడియాలో ఇలాంటి హాట్ ఫోటో షూట్స్ తో రెగ్యులర్ గా వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా ఇలా రెడ్ హాట్ డ్రెస్ లో క్లీ వేజ్ షో చేస్తూ కుర్రకారును కవ్విస్తూ అందంగా కనిపించింది. దాంతో ఈ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. సౌత్ లో పెద్దగా ఆఫర్లు లేకపోయినా బాలీవుడ్ లో వరుస సినిమా ఛాన్స్ లు వచ్చాయి అనుకున్న ఈ అమ్మడికి ఆ ఆనందం కూడా మూడు నాళ్ళ ముచ్చటే అయింది. తక్కువ సమయంలో అక్కడ కూడా ఆఫర్లు తగ్గాయి. దాంతో ఇలా హాట్ ఫోటో షూట్స్ తో మళ్లీ జనాల్లో నిలిచేందుకు, ఫిల్మ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తోంది.




# డీజే టిల్లు 2 సాంగ్ రిలీజ్

జనాలకు టిల్లు ఫీవర్ పట్టుకుంది. అప్ డేట్స్ కోసం చాలా వెయిట్ చేస్తున్నారు. టాలీవుడ్ యాక్టర్ సిద్దు జొన్నలగడ్డ టైటిల్ రోల్‌లో నటిస్తున్న బ్లాక్ బస్టర్ సీక్వెల్ ప్రాజెక్ట్ టిల్లు 2. డోనరుడా ఫేం మల్లిక్‌రామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్ ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ నుంచి మరో ఇంట్రస్టింగ్ అప్‌డేట్ వచ్చింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ఫన్ ట్రాక్ వీడియోతోపాటు ఫస్ట్ సింగిల్ "టికెటే కొనకుండా" పాటకు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. దాంతో సెకండ్ సింగిల్ ప్రోమో విడుదల చేశారు. డీజే టిల్లు చూసినవారికి రాధిక క్యారెక్టర్ గురించి పెద్ద పరిచయం అక్కర్లేదు. ఈ మూవీలో హీరోయిన్ కంటే రాధిక పేరే ఎక్కువ పాపులర్ అయ్యింది. అయితే టిల్లు 2 లో రాధిక కూడా ఉంటుందని తెలుస్తోంది. రాధిక పేరు మీదనే పాట రిలీజ్ చేశారు. ఇక ఈ ప్రోమో చూస్తే.. "రింగులా జుట్టు చూసి పడిపోయానే బొంగులా మాటలిని పడిపోయానే.. రంగుల కొంగు తాకి పడిపోయానే.. నీ గాలి సోకి నేను సచ్చిపోయానే రాధిక" అంటూ ఫుల్ పార్టీ మోడ్‌లా సాగింది ఈ పాట. కాసర్ల శ్యామ్ లిరిక్స్ ఇచ్చినా..రామ్ మిరియాల వాయిస్ ఈ పాటకు స్పెషల్ అట్రాక్షన్.




# బ్రీత్ చిత్రం పెద్ద విజయం సాధించి చైతన్య కృష్ణకు మంచి పేరు తీసుకొస్తుంది

## బ్రీత్ గ్రాండ్ ప్రీరిలీజ్ ఈవెంట్ లో నందమూరి కుటుంబ సభ్యులు

నందమూరి జయకృష్ణ 'బసవతారకరామ క్రియేషన్స్' ప్రొడక్షన్ నెం 1గా తన కుమారుడు చైతన్య కృష్ణని హీరోగా పరిచయం చేస్తూ నిర్మించిన సీట్ ఎడ్జ్ ఎమోషనల్ థ్రిల్లర్ 'బ్రీత్'. వైద్యో నారాయణో హరి అనేది ట్యాగ్ లైన్. ఈ చిత్రానికి వంశీకృష్ణ ఆకెళ్ళ దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'బ్రీత్' ప్రమోషనల్ కంటెంట్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై చాలా క్యురియాసిటీని పెంచింది. డిసెంబర్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించింది. నందమూరి కుటుంబ సభ్యులు ఈ వేడుకలో అతిధులుగా పాల్గొన్నారు. ప్రీరిలీజ్ ఈవెంట్ లో నందమూరి చైతన్య కృష్ణ మాట్లాడుతూ.. నందమూరి అభిమానులందరికీ పేరుపేరునా హృదయపూర్వక నమస్కారాలు. ఈ వేడుకకు విచ్చేసిన మా కుటుంబ సభ్యులందరికీ ధన్యవాదాలు. మా తాతగారు నందమూరి తారక రామారావు గారు, మా నాన్నమ్మ బసవతారకం గారు నాకు స్ఫూర్తి. వారి ఒడిలో పెరిగాను. వారి ఆశీస్సులతో 'బసవతారకరామ క్రియేషన్స్' బ్యానర్ పెట్టి పరిశ్రమలోకి అడుగు పెడుతున్నాను. నాన్నగారు మంచి కథతో సినిమా చేయమని చెప్పారు. దర్శకుడు వంశీకృష్ణ గారు చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. మంచి సందేశంతో సమాజానికి అవసరమైన కథ ఇది. వంశీ గారు అద్భుతమైన కాన్సెప్ట్ తో అన్నీ విషయాల్లో జాగ్రత్త తీసుకొని ఈ సినిమాని తీర్చిదిద్దారు. భవిష్యత్ లో మేము మళ్ళీ కలసి పని చేస్తాం. మా బాబాయ్ బాలకృష్ణ గారు, బి గోపాల్, కోడిరామకృష్ణ గారిది ఎలా హిట్ కాంబినేషన్ గా నిలిచిందో మాది కూడా తప్పకుండా హిట్ కాంబినేషన్ అవుతుంది. నాకు ఈ అవకాశం ఇచ్చిన నాన్నగారికి ధన్యవాదాలు. తాతగారు తనకంటూ సొంత మార్క్ ని క్రియేట్ చేసుకొని కోట్లాదిమందికి ఆరాధ్య దైవమయ్యారు. నేను పరిశ్రమలోకి అడుగుపెడుతున్న సందర్భంలో నాన్న గారు ''నీకంటూ ఒక సొంత మార్క్ ని క్రియేట్ చేసుకో, ఎవరినీ అనుకరించవద్దు' అని సూచించారు. ఆ సూచనకు కట్టుబడివుంటాను. ఈ బ్యానర్ నుంచి అభిమానులకు నచ్చే మంచి మంచి సినిమాలు వస్తాయని తెలియజేస్తున్నాను. ఈ సినిమా తర్వాత ఆయనకి చాలా మంచి పేరు వస్తుంది. తప్పకుండా ఈ చిత్రం అందరినీ అలరిస్తుంది.''అన్నారు . నందమూరి మోహన రూప మాట్లాడుతూ.. పుణ్యదంపతులు నందమూరి తారకరామారావు గారు, బసవతారకం గారి ఆశీస్సులతో మొదలైన బ్యానర్ ఇది. అన్నయ్య చైతన్య కృష్ణ మొదటి చిత్రమిది. దర్శకుడు వంశీకృష్ణ చాలా అద్భుతంగా ఈ చిత్రాన్ని మలిచారు. అన్నయ్య నుంచి ఇలాంటి మరెన్నో మంచి చిత్రాలు రావాలి. ఈ చిత్రానికి పని చేసిన అందరికీ ఆల్ ది బెస్ట్' తెలిపారు. నందమూరి జయకృష్ణ మాట్లాడుతూ.. బ్రీత్ మంచి ఎమోషనల్ థ్రిల్లర్. చైతన్య కృష్ణ చాలా అద్భుతంగా చేశాడు. దర్శకుడు వంశీ కథ స్క్రీన్ ప్లే తో పాటు చాలా గొప్పగా డైరెక్ట్ చేశారు. సినిమా చూశాను. చాలా వండర్ ఫుల్ గా వచ్చింది. తప్పకుండా మీరంతా ఎంజాయ్ చేస్తారు. ఈ వేడుకు విచ్చేసిన నందమూరి అభిమానులకు, మా కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు.'' తెలిపారు. నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ.. నందమూరి అభిమానులందరికీ నమస్కారం. మా అమ్మ, నాన్నగారి పేరుతో బ్యానర్ స్థాపించి ఈ చిత్రాన్ని నిర్మించడం చాలా అనందంగా వుంది. మా అన్నయ్యకి ఆల్ ది బెస్ట్. ఈ చిత్రం చైతన్య కృష్ణకి మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. దర్శకుడు వంశీ కృష్ణ గారికి చిత్ర యూనిట్ అందరికీ అభినందనలు. ఈ బ్యానర్ మరిన్ని సినిమాలు రావాలని కోరుకుంటున్నాను. జై ఎన్టీఆర్.. జై బాలయ్య'' అన్నారు. నందమూరి మోహన్ కృష్ణ మాట్లాడుతూ.. నందమూరి అభిమానులందరికీ నా కృతజ్ఞతలు. 'బసవతారకరామ క్రియేషన్స్' బ్యానర్ లో మా అమ్మ, నాన్న పేర్లు ఇమిడివున్నాయి. ఈ బ్యానర్ స్థాపించిన మా అన్నయ్యకు నా ధన్యవాదాలు. బ్రీత్ అంటే ఊపిరి. చైతన్య కృష్ణ కి కూడా సినిమా అంటే చాలా ఇష్టం. చైతన్య కూడా ఈ వంశం నుంచి వచ్చిన ఆర్టిస్టుల్లా నిలదొక్కుకొని కీర్తి ప్రతిష్టలు తీసుకోస్తారని ఆశిస్తున్నాను. మీ అందరీ ఆశీస్సులతో తను భవిష్యత్ లో మంచి మంచి సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. జై ఎన్టీఆర్'' అన్నారు.



# గీతాంజలి మళ్లీ వచ్చింది



హారర్ కామెడీ జోనర్‌లో అంజలి ప్రధాన పాత్రధారిగా నటించిన బ్లాక్‌బస్టర్ `గీతాంజలి`ను అంత తేలిగ్గా ఎవరూ మర్చిపోలేరు. తెలుగు చిత్ర పరిశ్రమలో హారర్ కామెడీ జోనర్‌లో గీతాంజలి మూవీ ఓ ట్రెండ్ సెట్ చేసింది. ప్రతీకార జ్వాలతో మళ్లీ వచ్చేస్తోంది గీతాంజలి అంటూ గీతాంజలి సీక్వెల్‌ను స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే. 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే పేరుతో సీక్వెల్‌ను తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ రైటర్, ప్రొడ్యూసర్ కోన వెంకట్ సమర్పణలో ఈ సీక్వెల్‌ను ఎంవీవీ సినిమా, కోన ఫిల్మ్ కార్పొరేషన్ సంస్థలపై ఎంవీవీ సత్యనారాయణ, జీవీ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అచ్చ తెలుగు అమ్మాయి అంజలి నటిస్తోన్న 50వ సినిమా ఇది. హారర్ కామెడీ జోనర్‌లో భారీ బడ్జెట్ తో హ్యూజ్ రేంజ్ మూవీగా 'గీతాంజలి మళ్లీ వచ్చింది'ని మేకర్స్ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. 'గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో అక్కడి నుంచే సీక్వెల్ స్టార్ట్ అవుతుంది. అంజలి, శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, షకలక శంకర్‌లతో పాటు ఈ సీక్వెల్‌లో సత్య, సునీల్, రవిశంకర్, శ్రీకాంత్ అయ్యంగార్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అలాగే 'గీతాంజలి మళ్లీ వచ్చింది' సినిమాలో మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు రాహుల్ మాధవ్‌ను టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు పరి చయం చేస్తున్నారు మేకర్స్. ఇప్పటి వరకు వచ్చిన హారర్ కామెడీ చిత్రాలన్నీ ఒక ఎత్తైతే 'గీతాంజలి మళ్లీ వచ్చింది'లో హారర్ కామెడీ వాటన్నింటినీ మించేలా ఉంటుంది. హైదరాబాద్, ఊటీల్లో ఈ సినిమా కథాంశం సాగుతుంది.

# ధూమ్ ధాంగా సంతోషం అవార్డుల వేడుక ప్రమోషన్స్



సంతోషం పేరుతో గత 22 ఏళ్లుగా అవార్డులు అందిస్తున్న సంతోషం వారపత్రిక ఈ ఏడాది కూడా అందుకు సిద్ధం అయింది. సురేష్ కొండేటి ఆధ్వర్యంలో డిసెంబర్ 2న గోవాలో గ్రాండ్ గా జరగబోయే 22 వ సంతోషం - సౌత్ ఇండియన్ ఫిలిం అవార్డ్స్ వేడుకల నేపథ్యంలో సంతోషం టీం అప్పుడే ప్రమోషన్ మొదలెట్టింది. ఈ ప్రమోషన్ లో భాగంగా ఇప్పటికే ఔట్ డోర్ ఆఫ్ లైన్, ఆన్ లైన్ ప్రమోషన్ ని ఓ రేంజ్ లో ప్లాన్ చేసారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్ తో పాటు పలు పట్టణాలు, నగరాల్లో సంతోషం - సౌత్ ఇండియా ఫిలిం అవార్డు వేడుకల యాడ్స్, ఈవెంట్ డీటెయిల్స్ తో అందిస్తున్న ప్రమోషన్స్ కు అనూహ్యమైన స్పందన వస్తోంది. ఇప్పటికే చాలా మంది సోషల్ మీడియాలో సంతోషం డిజిటల్ ప్రమోషన్స్ గురించి ఓ రేంజ్ లో చర్చించుకుంటున్నారు. సౌత్ ఇండియాలో గ్రాండ్ గా జారబోయే 22వ సంతోషం - సౌత్ ఇండియా ఫిలిం అవార్డు వేడుకలు డిసెంబర్ 2న గోవాలో మధ్యాహ్నం 3గంటల నుంచి అంగరంగ వైభవంగా జరగనున్నాయి. సౌత్ ఇండియాలోని నాలుగు బాషల సినిమాలకు అవార్డులు అందిస్తూ ప్రాచుర్యం పొందింది. అదే తరహాలో డిసెంబర్ 2న జరగబోయే ఈ అవార్డు వేడుకల్లో తెలుగు తో పాటు తమిళ్, మలయాళ, కన్నడ బాషల సినిమాలకు అవార్డులు అందచేయనున్నారు. సంతోషం అధినేత సురేష్ కొండేటి ఈ అవార్డు వేడుకలను ప్రతి ఏడాది ఓ యజ్ఞం లా జరుపుతున్నారు. ఈ వేడుకలకు తెలుగు,తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషలకు సంబందించిన పలువురు స్టార్స్, టెక్నీషియన్స్ పాల్గొననున్నారు. అంతర్జాతీయ స్థాయిలో గ్రాండ్ గా జరగనున్న ఈ వేడుకల్లో పలువురు తారల డాన్స్, కామెడీ, హంగామాతో ఫుల్ ఫన్ అండ్ ఎంటర్ టైనేమేంట్ గా ఉండబోతోంది.